
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States



CORPORATE COMMERCE
College for Practical Exposure
MEC / CEC
B.Com / BBA
Coming soon @ Ameerpet
Beside Sarathi Studios

CA. China Masthan T
www.corporatecommerce.in
94188 66666



సంపుటి : 24 | సంచిక : 106 | ది.24-6-2025 | విజయవాడ | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## బోనాల ఉత్సవాల్లో పాల్గొనాల్సిందిగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కి ఆహ్వానం



**హైదరాబాద్, జూన్ 23 (వార్తాప్రభ) :** జూలై 13 న సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయినీ మహంకాళి బోనాల ఉత్సవాల్లో పాల్గొనాల్సిందిగా మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ తో పాటు దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు, అర్చకులు కలిసి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి కి ఆహ్వాన పత్రికను అందించారు. ఈ సందర్భంగా మహంకాళి ఆలయ అర్చకులు ముఖ్యమంత్రి కి ఆశీర్వచనం అందించారు.

## ఆంధ్రా అనుభవం జీవితంలో మైలురాయి లాంటిది...

- నా 16 నెలల ఉద్యోగం ఎంతో అనుభూతినిచ్చింది..
- మొదట ఎందుకొచ్చానా అనుకొన్న...
- నాడు నా బదిలీ పై కొంత ఆలోచన పడ్డా
- తరువాత దేవుడి ఆదేశానుసారం అనుకొన్న..
- కానీ ఇక్కడి ప్రజలను చూశాక నేనెంతో సంతోషించా..
- కరువు బీడు భూముల్ని చూసా..
- ఉద్యోగం అంటే బాధ్యత..
- ప్రజలకు సంతృప్తి ఇచ్చి నప్పుడే సార్థకత ...
- ఎన్నో రాష్ట్రాలు చూసా..నాకు ఏపీ ప్రత్యేకం..
- సొంత ఇల్లు ఢిల్లీకి వెళ్తున్నా ... సంతోషంగా ఉన్నా..
- ఇక్కడి వాతావరణం మరెక్కడ రాదు..
- ఢిల్లీ లో ఉన్నా అందరికి అందుబాటులో ఉంటా..
- పిఐబి అడిషనల్ డైరెక్టర్ జనరల్ రాజేందర్ చౌదరి





**విజయవాడ,జూన్ 23 (వార్తాప్రభ) :** ఉద్యోగం అనేది ఏ ప్రాంతంలో చేసినా ఆ ప్రాంత ప్రజల మనస్సుల్లో స్థానం సంపాదించుకోవడం ఎంతో ముఖ్యమని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఆడిషనల్ డైరెక్టర్ జనరల్ రాజేందర్ చౌదరి అన్నారు.సోమవారం సాయంత్రం విజయవాడ పిఐబీ సమావేశ మందిరంలో బదిలీపై ఢిల్లీ వెళ్తున్న ఎడిజి రాజేందర్ చౌదరి కి ఆత్మీయత వీడ్కోలు సభను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తర రాష్ట్రాల లో చాలా సంవత్సరాల పాటు పనిచేశా నని కేవలం దక్షిణాది లో బెంగుళూరు,హైదరాబాద్ కేరళ కు కేవలం కొన్ని కార్యక్రమలకు హాజరు అయ్యి వెళ్ళేవాడని కానీ విజయవాడకు బదిలీ చేసినప్పుడు కొంత అసహనం గా ఫీల్ అయ్యినా భగవంతుడి ఆదేశానుసారం అనుకుని వచ్చానని అన్నారు.కానీ ఇక్కడి ప్రాంతంలోని అనేక జిల్లాలు తిరిగి ప్రజలతో మమేకం అయ్యిన తరువాత తన అభిప్రాయాన్ని మార్చుకున్నట్లు చౌదరి తెలిపారు. రాయలసీమ ప్రాంతంలో పర్యటన కానీ ఉత్తరాంధ్ర పర్యటన ఉభయగోదావరి జిల్లాల్లో పర్యటన ఇవన్ని కూడా తన జీవితంలో గొప్ప అనుభూతి ఆప్యాయత మరువలేని విధంగా ఒక పుస్తకం గుర్తుండి పోయే అధ్యాయం లాగా నిలిచి పోతుందని తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. అలాగే ప్రజలకు సంతృప్తి కర మైన సేవలు అందించినపప్పుడే ఉద్యోగంలో ఉన్న ఆనందం వేరే ఉంటుందని రాజేందర్ చౌదరి అభిప్రాయం వ్యక్తం చేశారు. అంతకుముందు పిఐబీ డైరెక్టర్ రత్నాకర్ ,ఆడిషనల్ డైరెక్టర్ శివారెడ్డి, శర్మ , రమేష్ తదితరులు ఆయన సేవలను కొనియాడారు. అనంతరం ఆయన్ని పలువురు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈరోజు పత్రికా సంపాదకులు జెవి సుబ్రహ్మణ్యం, వార్తప్రభ సంపాదకులు వీర్ల శ్రీరామ్ యాదవ్,అంతిమ తీర్పు సంపాదకులు వల్లూరి ప్రసాద్ కుమార్, ప్రజాభూమి సంపాదకులు రామమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


**CHANGE OF NAME**

I SRIVALLI PRADEEP W/O PRADEEP ANAND HNO-42-592/3/C/4, SHIVA NAGAR, ALLWYN COLONY, KUKATPALLY, MEDCHAL- MALKAJGIRI DISTRICT TELANGANA-500072, HAVE CHANGED MY NAME FROM NANDINI PRADEEP TO SRIVALLI PRADEEP as per adhar All purposes


# డబుల్ ఇంజిన్ సర్కారు ఎలా ఉంటుందో చూపించాం: చంద్రబాబు



**అమరావతి,జూన్ 23 (వార్తాప్రభ) :** డబుల్ ఇంజిన్ సర్కారు అధికారంలో ఉంటే ఎలా ఉంటుందో చూపించామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047ను లక్ష్యంగా పెట్టుకున్నామన్న ఆయన.. అన్నీ చేసేశామని చెప్పట్లేదని, ఊహించిన దానికంటే ఎక్కువే చేశామని తెలిపారు. ఏడాది పాలన సందర్భంగా అమరావతిలో కూటమి ప్రభుత్వం నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం పదవి తనకు కొత్తకాదని.. నాలుగుసార్లు సీఎం అయినట్లు గుర్తు చేశారు. ప్రతిసారీ సమర్థంగా పరిపాలించి సుపరిపాలన అందించానన్నారు. "మూడు పార్టీలు కలిసి అధికారంలో ఉన్నా ఎలాంటి సమస్య రాలేదు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా చెప్పిన మాట నిలబెట్టుకుంటాం. సుపరిపాలన అందించేందుకు అధికారులు కూడా కలిసి రావాలి. వైకాపా ప్రభుత్వ విధానాలతో పెట్టుబడిదారుల్లో నమ్మకం పోయింది. మూడు రాజధానుల నమూనాతో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడింది. మూడు ముక్కలాటతో రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారు. పోలవరం పూర్తయితే రాష్ట్రానికి నీటి సమస్య సమసిపోతుంది. 2022-23కు నీతిఆయోగ్ నివేదిక ప్రకారం రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయింది. వైకాపా హయాంలో నిధులు మళ్లించి దుర్వినియోగం చేశారు.

**అధికారంలోకి రాగానే వాటిపైనే సంతకం చేశా..** అధికారంలోకి రాగానే నాలుగు సంతకాలు పెట్టాను. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చాం. వైకాపా హయాంలో రెవెన్యూ రికార్డులను అస్తవ్యస్తం చేశారు. వాటిని సరిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నాం. 213 అన్న క్యాంటీన్ల ద్వారా రూ.5కే భోజనం పెడుతున్నాం. విశాఖ ఉక్కు పరిశ్రమకు కేంద్రం రూ.11,400 కోట్లు సాయం చేసింది. అమరావతిని మళ్లీ పట్టాలెక్కించాం.. పూర్తి చేస్తాం. పోలవరం ప్రాజెక్టుకు రూ.12,500 కోట్లు కేటాయించారు. విశాఖ రైల్వే జోన్ పనులు జరుగుతున్నాయి. 'తల్లికి వందనం' హామీని పూర్తిగా నిలబెట్టుకున్నాం. అడ్మిషన్లు పూర్తయ్యాక ఒకటో తరగతి, ఇంటర్ విద్యార్థులకూ ఇస్తాం.

**12.2 శాతం వృద్ధిరేటు సాధించాం..** 90 శాతం రాయితీతో డ్రిప్ పరికరాలు ఇస్తున్నాం. సౌరశక్తి ఉత్పత్తి, వినియోగంపై విస్తృత ప్రచారం చేస్తున్నాం. ఆదరణ కింద ఎస్సీలు, బీసీలకు అండగా ఉన్నాం. హంద్రీనీవాకు ఒకే ఏడాది రూ.3,800 కోట్లు ఖర్చు చేస్తున్నాం. పర్యాటకానికి పరిశ్రమ హోదా కల్పించాం. రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ పేరుతో నియోజకవర్గానికో కేంద్రం ఏర్పాటు చేస్తాం. ప్రతి కుటుంబం నుంచి ఒక ఆంత్రపెన్యూర్ రావాలి. అనేక కష్టాలున్నా.. 12.2 శాతం వృద్ధి రేటు సాధించాం. విజయవాడ, విశాఖ మెట్రోలకు అనుమతులు వస్తున్నాయి. మద్యం, ఇసుక విధానాలు కొత్తవి తెచ్చాం. ముందుకొచ్చిన పెట్టుబడిదారులను ప్రోత్సహిస్తున్నాం. ఇప్పటివరకు 31 పారిశ్రామిక పాలసీలు తీసుకొచ్చాం.

**ముఠా తగాదాలు తుదముట్టించాం..** రాయలసీమలో ముఠా తగాదాలు తుదముట్టించాం. వైకాపా హయాంలో గంజాయిని పెంచి పోషించారు. మేం వచ్చాక గంజాయి పంటను పూర్తిగా నిర్మూలించాం. గంజాయి పండించినా, అమ్మినా, వాడినా కఠిన చర్యలు తప్పవు. రాజకీయ ముసుగులో నేరాలు చేయాలంటే నావద్ద కుదరవు. మేం అధికారంలోకి వచ్చాక ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలు తీర్చాం. సమస్యలు అధిగమించేలా కార్యాచరణ తయారు చేస్తున్నాం. ప్రభుత్వ నిర్ణయాలను అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో అమలు చేయాలి. కొత్త రోడ్లు వేశాం. పాడైన రోడ్లకు మరమ్మతులు చేశాం. వచ్చే మూడేళ్లలో అమరావతిని ఒక స్థాయికి

- 2లో

## సీబీఐకీ, బీజేపీకి చంద్రబాబు గుడ్ న్యూస్




**అమరావతి,జూన్ 23 (వార్తాప్రభ) :** ఏపీలో అమరావతి రాజధాని నిర్మాణం కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న చంద్రబాబు ప్రభుత్వం ఇవాళ కీలక నిర్ణయాలు తీసుకుంది. రాజధానిలో గతంలో పలు సంస్థలకు కేటాయించిన భూకేటాయింపుల్ని సమీక్షిస్తున్న మంత్రివర్గ ఉపసంఘం ఇవాళ పలు నిర్ణయాలు తీసుకుంది. ఇందులో గతంలో చేసిన భూకేటాయింపుల్ని కొనసాగించడం, మార్పులు చేర్పులు చేయడంతో పాటు ఇతర నిర్ణయాలు కూడా ఉన్నాయి. అమరావతిలో భూకేటాయింపుల కోసం ప్రభుత్వం నియమించిన మంత్రివర్గ ఉపసంఘం ఇవాళ భేటీ అయింది. ఇందులో రాజధానిలో సంస్థలకు భూకేటాయింపులపై చర్చించారు. మంత్రులు నారాయణ, భరత్ తో పాటు ఇతర అధికారులు ఇందులో పాల్గొన్నారు. అలాగే జూమ్ ద్వారా మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్ కూడా హాజరయ్యారు. ఈ భేటీలో 16 అంశాలకు గాను 12 అంశాల్ని ఆమోదించారు. 2014- 19 కాలంలో రాజధానిలో భూములు కేటాయించిన సంస్థల్లో నాలుగు సంస్థలకి వాటిని కొనసాగించారు. ఇందులో సీబీఐకి రెండు ఎకరాలు, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాకు రెండు ఎకరాలు, రాష్ట్ర ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ కు ఎకరాలు, ఏపీ సహకార బ్యాంక్ లిమిటెడ్ కు ఐదు ఎకరాలను కొనసాగించాలని నిర్ణయించారు. అలాగే గెయిల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, అంబికా అగర్ బత్తీకి భూ కేటాయింపులు రద్దు చేశారు. మరోవైపు కొత్తగా ఆరు సంస్థలకు భూ కేటాయింపులు చేశారు. ఐటీ శాఖకు రెండు ఎకరాలు, ఏపీ గ్రామీణ బ్యాంక్ కు రెండు ఎకరాలు, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు 0.4 ఎకరాలు, రాష్ట్ర నిఘా బ్యూరోకు అర ఎకరం, బ్యూరో ఆఫ్ ఇమిగ్రేషన్ కి మరో అర ఎకరం, బిజెపి పార్టీకి రెండు ఎకరాల చొప్పున కేటాయించారు. భూములు కేటాయించిన సంస్థలు టైమ్ లైన్ ప్రకారం నిర్మాణం చేయాలని డెడ్ లైన్ పెట్టారు. గతంలో చంద్రబాబు ప్రభుత్వం 130 సంస్థలకు 1270 ఎకరాలు ఇచ్చిందని, ఈ సంస్థల్లో కొంతమంది మాత్రమే నిర్మాణాలు చేపట్టారని, గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వలన మిగిలినవారు ఎవరు నిర్మాణాలకు ముందుకు రాలేదని మంత్రి నారాయణ తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక భూముల కోసం దరఖాస్తు చేసుకున్న 64 సంస్థలకు 884 భూ కేటాయింపులకు చేశామని తెలిపారు.

## ప్రధాని రేసులో నితిన్ గడ్కరీ?



**న్యూఢిల్లీ, జూన్ 23 (వార్తాప్రభ) :** బీజేపీ సీనియర్ నాయకుడు, పార్టీ మాజీ జాతీయ అధ్యక్షుడు, నాగపూర్ ఎంపీ, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ప్రధాన మంత్రి పదవిని ఆశిస్తున్నారా..? ఆ దిశగా ఆయన అడుగులు పడుతున్నాయా..? ప్రయత్నాలు ప్రారంభించారా...? అంటే అటు నుంచి అటువంటి సంకేతాలే వస్తున్నాయని అంటున్నారు. ముఖ్యంగా రెండు రోజుల కిందట నితిన్ గడ్కరీ తమ రాజకీయ భవిష్యత్ గురించి చేసిన వ్యాఖ్యలు నాగపూర్ నుంచి ఢిల్లీ వరకు పరివార్ వర్గాల్లో సంచలనంగా మారినట్లు తెలుస్తోంది. రెండు రోజుల కిందట ఒక టీవీ చానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూ లో నితిన్ గడ్కరీ.. 2029 ఎన్నికల్లో తమ పాత్ర గురించి అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఇంత వరకు చూసింది ట్రైలర్ మాత్రమే అసలు సినిమా ముందుంది అంటూ మర్మగర్భ వ్యాఖ్యలు చేశారు. దీంతో గడ్కరీ తాను ప్రధాని రేసులో ఉన్నాననే సంకేతాలు పంపుతున్నారని రాజకీయ, పరివార్ వర్గాల్లో చర్చ మొదలైందని అంటున్నారు. అయితే.. ఆ వెంటనే గడ్కరీ, బీజేపీలో ఎవరు ఏ బాధ్యతలు నిర్వహించాలో పార్టీ నిర్ణయిస్తుందన్నారు. పార్టీ తనకు ఏ బాధ్యత అప్పగిస్తే, ఆ బాధ్యత నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నానని కొంత క్లారిటీ ఇచ్చారు. అయితే.. అందులోనూ పార్టీ ఆదేశిస్తే ప్రధాని పదవి చేపట్టేందుకు సిద్దంగా ఉన్నాననే సంకేతం ఉందని పార్టీ వర్గాలు గుసగుసలు పోతున్నాయి. అదలా ఉంచితే.. ప్రధాని నరేంద్ర మోదీ, స్వయం ప్రకటిత సార్వజనీన రిటైర్మెంట్ ఏజ్ 75 కి చేరువలో ఉన్న సమయంలో.. గడ్కరీ ప్రధాని కుర్చీలో కర్చీఫ్ వేయడం మరింత ఆసక్తిని రేకెత్తిస్తోందని అంటున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ మరో మూడు నెలలలో.. అంటే సెప్టెంబర్ 17 న 75 ఏళ్లు దాటి దాటి 76వ పడిలో అడుగు పెడతారు. అంటే.. రిటైర్మెంట్' ఏజ్ లోకి అడుగు పెడుతున్నారు. అదలా ఉంటే.. మరో వంక ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రిటైర్మెంట్ గురించి,మోదీ వారసుని గురించి.. ఇటు పార్టీ, పరివార్ వర్గాల్లో ఏదో ఒక స్థాయిలో ఎంతో కొంత చర్చ అయితే.. మొదలైనట్లు మీడియా కథనాలను బట్టి తెలుస్తోంది. అయితే.. నిజంగా మోదీ ఇప్పటికిప్పుడు రిటైర్మెంట్ తీసుకుంటారా లేదా అనే విషయంలో పెద్దగా అనుమనాలు లేవు. ఇటు పార్టీ నుంచి గానీ అటు పరివార్ నుంచి గానీ అటువంటి సంకేతాలు, సూచనలు ఏవీ కనిపించడం లేదు. నిజానికి, 2029 ఎన్నికల తర్వాత కూడా మోదీ నే ప్రధాని అని అమిత్ షా సహా ముఖ్య నాయకులు మరి కొందరు అనేక సందర్భాలాలో స్పష్టం చేశారు. అలాగే.. ఇప్పటికైతే మోదీ మనసు కూడా రిటైర్మెంట్ ఆలోచనలు ఏ మాత్రం కనిపించడం లేదు. సో.. మోదీ రిటైర్మెంట్ తీసుకుంటారా, లేదా అనే విషయం పక్కన పెడితే.. బీజేపీ, సంఘ్ పరివార్ వర్గాల్లో గత కొంత కాలంగా ప్రధాని మోదీ వారసుడు ఎవరన్న.. చర్చ జరుగుతోందన్నది మాత్రం కాదన లేని వాస్తవం. నిజానికి ఉత్తర ప్రదేశ్ ముఖ్యమత్రి యోగి ఆదిత్య నాథ్, అమిత్ షా తో పాటుగా మరికొన్ని పేర్లు కూడా ప్రధాని రేసులో ఉన్నట్లు మీడియా చర్చల్లో వినిపిస్తున్నాయి. సో .. 2029 ఎన్నికల్లో కొత్త చిత్రం' చూస్తారు అంటూ చేసిన గడ్కరీ ప్రకటన.. సమయం సందర్భం దృష్ట్యా కూడా ప్రాధాన్యత సంతరించుకుందని అంటున్నారు. నిజానికి.. ఇప్పుడే కాదు గతంలోనూ ప్రధాని పదవికి గడ్కరీ పేరు ప్రముఖంగా తెరపైకొచ్చింది. ముఖ్యంగా.. 2019సార్వత్రిక ఎన్నికల సమయంలో బీజేపీకి సంపూర్ణ మెజారిటీ రాని పక్షంలో సౌమ్యు డు, వివాద రహితుడుగా పేరున్న గడ్కరీ ప్రధాని రేసులో ఉంటారనే చర్చ జరిగింది.

# ఏపీయూడబ్ల్యూజే దౌర్జన్యాలను అరికట్టండి..

- విజయవాడ ప్రెస్‌క్లబ్‌ను అందరిదిగా మార్చేందుకు సహకరించండి..
- ప్రెస్‌క్లబ్ పేరు చెప్పి నిధులు దారిమళ్లిస్తున్న వారిపై చర్యలు తీసుకోండి..
- ప్రెస్‌క్లబ్‌లో జరుగుతున్న వ్యవహారాలపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టండి..
- విజయవాడ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందించిన జేఏసీ నేతలు ..





**విజయవాడ,జూన్ 23 (వార్తాప్రభ) :** విజయవాడ ప్రెస్ క్లబ్ మాదే అంటూ ప్రెస్ క్లబ్ లోకి వచ్చే వేరే సంఘం జర్నలిస్టులను ఏపీయూడబ్ల్యూజే నాయకులు ఇబ్బంది పెడుతున్న దృష్ట్యా ప్రెస్ క్లబ్ సాధన సమితి నాయకులు విజయవాడ పోలీస్ కమిషనర్ శ్రీ రాజశేఖర్ బాబు,విజయవాడ డిసిపి శ్రీమతి ఉదయ రాణి లకు పిర్యాదు చేశారు.విజయవాడ జర్నలిస్టుల సంక్షేమం కోసం అలనాటి సీనియర్ జర్నలిస్టు పెద్దల నేతృత్వంలో జులై 1971లో అప్పుటి ముఖ్యమంత్రి దివంగత కాసు బ్రహ్మానంద రెడ్డి "ప్రెస్ క్లబ్, విజయవాడ" కు శంకుస్థాపన చేశారని, అయితే "ప్రెస్ క్లబ్" మాదే అంటున్న ఏపీయూడబ్ల్యూజే హైదరాబాద్ లో ఏప్రియల్ 1975లో రిజిస్ట్రేషన్ అయినట్టుగా డాక్యుమెంట్స్ కనబడుతున్నాయనీ సిపి దృష్టికి తీసుకెళ్లారు. 1971లో శంకుస్థాపన జరిగిన ప్రెస్ క్లబ్ 1975లో రిజిస్టర్ అయిన ఏపీయూడబ్ల్యూజే కు ఎలా చెందుతుంది, అదేవిధంగా అలనాటి, నేటి ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు 1995లో ప్రెస్ క్లబ్ పేరు తోనే మొదటి అంతస్తును ప్రారంభించి ఉన్నారనీ, ప్రస్తుతం ప్రెస్ క్లబ్ లో ఉన్న 1971 శిలాఫలకంలో కానీ 1995 శిలాఫలములో కానీ ఎక్కడ కూడా ఏపీయూడబ్ల్యూజే అనుబంధమని ప్రస్తావన రాలేదన్నారు. ఇక ఏపీయూడబ్ల్యూజే చెబుతున్న ప్రెస్ క్లబ్ రిజిస్ట్రేషన్ బేలా 264 / 2018 లో ప్రెస్ క్లబ్ తమ అనుబంధం అంటూ రిజిస్ట్రేషన్ చేసుకున్నారనీ 1971లో శంకుస్థాపన జరిగిన ప్రెస్ క్లబ్ 2018 లో కొంతమంది కలిసి చేసుకున్న రిజిస్ట్రేషన్ ఎలా న్యాయ సమ్మతం అని సాధన సమితి నేతలు కమిషనర్ కు తెలిపారు.... ఈ విషయంలో గత రెండు సంవత్సరాల క్రితమే అప్పటి సబ్ కలెక్టర్ గారు నివేదికను కలెక్టర్ గారికి ఇచ్చి ఉన్నారన్నారు.. అయినా ఏపీయూడబ్ల్యూజే నాయకులు కూడా మీ దృష్టికి తీసుకువచ్చారు.. కాబట్టి మీరు కూడా దయచేసి నిజానిజాలు నిగ్గు తేల్చవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ప్రెస్ క్లబ్ ను తమ అదుపులో ఉంచుకున్న ఏపీయూడబ్ల్యూజే నాయకులు విజయవాడ జర్నలిస్టుల సంక్షేమాన్ని మరచి ప్రెస్ క్లబ్ డబ్బును దారి మళ్లించటమే కాక రాష్ట్ర ప్రభుత్వ వివిధ సంస్థలకు భారీగా బకాయి పడ్డారన్నారు.. అందులో భాగంగా ఇప్పటికే ఇరిగేషన్ శాఖ వారు కోటి 82 లక్షలకు పైగా కట్టాలని డిమాండ్ నోటీసిస్తూ ప్రెస్ క్లబ్ ను ఖాళీ చేయవలసిందిగా ఇరిగేషన్ శాఖ నోటీస్ ఇచ్చిందన్నారు. అదేవిధంగా ప్రెస్ క్లబ్ నిర్వాహకులుగా ఉన్న వారు వాటర్ టాక్స్ కట్టకపోతే మున్సిపల్ వారు డిస్ కనెక్ట్ చేశారని, అయితే దానిని అనధికారికంగా ఏపీయూడబ్ల్యూజే నేతలు తిరిగి నీటి చౌర్యానికి పాల్పడ్డారని నాలుగు లక్షల 50 వేలు పెనాల్టీని విధిస్తూ మున్సిపల్ వారు నోటీసు ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా "ప్రెస్ క్లబ్ సొంత బిల్డింగ్" కి మాత్రమే ప్రాపర్టీ టాక్స్ మినహాయింపు జీవో వర్తిస్తుండగా వారు యూనియన్ పేరు మీద జర్నలిస్టుల సంక్షేమ మరిచి ప్రెస్ క్లబ్ ఆదాయాన్ని వాడుతున్నారని ప్రెస్ క్లబ్ ఆదాయం దుర్వినియోగం అవుతుందనీ వారు కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి వారీ ఆడిటే పెద్ద ఉదాహరణ గా పేర్కొన్నారు.. ప్రెస్ క్లబ్ కు 2018 రిజిస్ట్రేషన్ తప్ప దానికి కనీసం బ్యాంక్ ఎకౌంట్ కూడా లేకుండా ప్రెస్ క్లబ్ ఆదాయాన్ని యూనియన్ ఆదాయంగా చూపెట్టుకుంటున్నారన్నారు. ప్రభుత్వ నిధులకు, దాతల ఫండ్స్ కి "ప్రెస్ క్లబ్" అంటూ. జర్నలిస్టుల సంక్షేమం వచ్చేవరకు ఇది యూనియన్ సంబంధించినదని వారు చేస్తున్న వాదనపై విచారణ చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ప్రెస్ క్లబ్ లోకి వారి ఇష్టం లేకపోతే జర్నలిస్టులు వస్తే వారిని దుర్భాషలాటమే కాక బయటకు నెట్టు వేసేన సంఘటనలు ఈ మధ్య జరిగాయనీ వారు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. వీటి మీద కూడా విచారణ చేయవలసిందిగా కోరారు. విజయవాడలో దాదాపు 1500 పైగా అక్రిడేటెడ్ జర్నలిస్టులు, మరో 500 వరకు వివిధ కేడర్లలో జర్నలిస్టులు విధులు నిర్వహిస్తున్నారన్నారు. అయితే ఇప్పుడు ఉన్న ప్రెస్ క్లబ్ కార్యవర్గం కేవలం 122 మందే సభ్యులను, అది కూడా యూనియన్ సభ్యులనే ప్రెస్ క్లబ్ సభ్యులుగా చూపించి కమిటీ ప్రకటించు కున్నారన్నారు. ఆ 122 మందిలో వర్కింగ్ జర్నలిస్టులు అతి తక్కువగా ఉన్నారనీ,. గుంటూరు, కర్నూల్ వారిని కూడా విజయవాడ ప్రెస్ క్లబ్ లో సభ్యులుగా చూపెట్టారనీ వారు తెలిపారు. అనేక ప్రముఖ పత్రికలకు, ఛానల్ కు, నిజంగా నడుస్తున్న ప్రాంతీయ పత్రికల మీడియా ప్రతినిధులకు మెంబర్ షిప్ లేదనీ,. వారి మెంబర్షిప్ లిస్ట్ మీద కూడా ఎంక్వయిరీ చేసి వర్కింగ్ జర్నలిస్టులో నిర్ధాయించవలసిందిగా కోరారు.దాని పైన మేము అధికారుల దృష్టికి గత మూడు సం. సంవత్సరాల నుంచి తీసుకు వెళ్తూన్నామని..అందులో భాగంగా గౌరవ సబ్ కలెక్టర్ గారు ఏపీయూడబ్ల్యూజే నాయకుల వద్ద ఏ రకమైన ఆధారాలు లేవు ... ఇది అందరూ ప్రెస్ క్లబ్ గా మార్చడం కోసం తగు సూచనలు కలెక్టర్ గారికి చేసి ఉన్నారన్నారు. కలెక్టర్ గారు గత నెలలో విచారణకు పిలిస్తే ఏపీయూడబ్ల్యూజే నాయకులు హాజరు కాలేదనీ,.... తిరిగి ఈ నెలలోనే వాయిదా ఉన్నదనీ. ప్రెస్ క్లబ్ ను విజయవాడలో ఉన్న అక్రిడేటెడ్ జర్నలిస్టులందరికి ఉపయుక్తమయ్యే విధంగా, ఏపీయూడబ్ల్యూజే ఆక్రమణ చెర లో ఉన్న "విజయవాడ ప్రెస్ క్లబ్ విజయవాడ జర్నలిస్టులందరి ప్రెస్ క్లబ్ గా నిలబడే విధంగా" మీరు విచారణ చేసి తగు ఆదేశాలు ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నామని ప్రెస్ క్లబ్ అందరిది సాధన సమితి నాయకులు సిపిని కోరారు...... సీపీని కలిసిన వారిలో విజయవాడ ప్రెస్ క్లబ్ అందరిదీ సాధన సమితి నాయకులు వీర్ల శ్రీరాం యాదవ్, "మహాటివి" గాంధీ, కె. ప్రసాద్ బాబు, ఎవివి శ్రీనివాసరావు, కె. నమ్మయ్య, చందన మధు, యేమినేని వెంకటరమణ, కాకుమాను వెంకట వేణు, పసుపులేటి చైతన్య, మరీదు ప్రసాద్ బాబు,తాళ్లూరి అనిల్ కుమార్, "అంతరాత్మ" శ్రీనివాసరావు, ప్రశాంత్, ఎన్ ఎస్ ఆర్, మల్లిఖార్జునరావు, తాడికొండ బాలాజీ, దుర్గం ప్రతాప్, దార్ల ఉదయ్ కుమార్, సాయి, నరసింహారెడ్డి, నాగవరుణ్, బంగార్రాజా, చరణ్, వాసు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారంలో నాణ్యతకు ప్రాధాన్యమివ్వండి..

● అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలకు పరిష్కారం చూపండి.. ● అర్జీల పరిష్కారంలో అలసత్వాన్ని సహించను.. ●జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.





**విజయవాడ,జూన్ 23 (వార్తాప్రభ) :** అర్జీల పరిష్కారంలో నాణ్యతకు, సంతృప్తి స్థాయికి ప్రాధాన్యమివ్వాలని, అలసత్వాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోనని పునరావృతం కాకుండా అర్జీలకు పరిష్కరం చూపాలని కలెక్టర్ డా.జి. లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తే పరిష్కార మార్గం లభిస్తుందని ఎంతో ఆశతో గ్రీవెన్స్‌ను ఆశ్రయిస్తున్నారన్నారు. వారి నమ్మకానికి మరింత బలం చేకూర్చే విధంగా నాణ్యత ప్రమాణాలతో పునరావృతం కాకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్దేశించిన సమయానికి సమస్యలకు పరిష్కారం చూపాల్సిందేనని ఈ విషయంలో ఏ మాత్రం అలసత్వం వహించినా సహించబోనని కలెక్టర్ అధికారులను హెచ్చరించారు. మానవతాదృక్పథంతో సానుకూలతతో సమస్యలను పరిష్కరించడంపై దృష్టిపెట్టాలన్నారు. స్వీకరించిన అర్జీలకు సంబంధించి కిందిస్థాయి అధికారులు సిబ్బంది నుండి స్పష్టమైన సమాచారం తీసుకుని సమస్యలను పరిష్కరించి అర్జిదారులను సంతృప్తి పరచడమే లక్ష్యంగా అధికారులు పనిచేసి ప్రభుత్వ లక్ష్యాన్ని నేరవేర్చాలన్నారు. ఇకపై అర్జీల పరిష్కారంపై తాను ప్రతి రోజు సమీక్ష నిర్వహిస్తానని అర్జీల పరిష్కారంలో సరైన కారణం లేకుండా జాప్యం జరిగినా, నాణ్యత లేకున్నా చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. రెవెన్యూ శాఖకు సంబంధించి 93, పోలీస్ శాఖకు 22, విద్య 12, ఎంఎయుడి 10, అటవీ 5, పంచాయతీరాజ్ 5, సర్వే 5, రిజిస్ట్రేషన్ 4, ఏపిఎస్‌డబ్ల్యూఆర్ఇఐఎస్ 3, హౌసింగ్ 3, ఆర్‌డబ్ల్యుఎస్ 3, వ్యవసాయం 2, కో%-% ఆపరేటివ్ 2, విభిన్న ప్రతిభవంతులు 2, డిఆర్‌డిఏ 2, ఉపాధి హామి 2, హెల్త్ 2, ఏపిసిపిడిఎస్ఎల్, పౌరసరఫరాలు, కళాశాల విద్య, డ్వామ, మత్స్య, జలవనరులు, కెడిసిసి సిఇవో, కార్మిక శాఖ, బ్యాంకు, గనులు అండ్ భూగర్భ, ఆర్అండ్ బి, సాంకేతిక విద్యకు సంబంధించిన ఒక్కొక్క అర్జీతో కలిపి మొత్తం 189 అర్జీలను స్వీకరించడం జరిగిందని ఇందులో 43 అర్జీలను స్వయంగాను 146 అర్జీలను అన్‌లైన్ ద్వారా స్వకరించిన్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. అర్జీల స్వీకరణలో గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ప్రతిభ చూపిన విద్యార్థులకు సత్కారాలు : స్నేహం అసోసియేషన్



**రాజాం,జూన్ 23 (వార్తాప్రభ) :** ది సన్ స్కూల్ ఆవరణంలో స్నేహం అసోసియేషన్ ఆధ్వర్యంలో రాజాం, రేగిడి, వంగర, సంతకవిటి మండలాల విద్యార్థులు ఐఐటి, నీట్,మరియు వివిధ విద్యారంగంలో ప్రతిభ చూపించిన విద్యార్థులకు సత్కరించారు. స్నేహం అసోసియేషన్ కన్వీనర్ అంబటి కోటేశ్వరరావు , కో కన్వీనర్ కొత్తా సాయి ప్రశాంత్ కుమార్ నిర్వహించడం జరిగింది. ఈ క్రింది ఈ క్రింది తెలపబడిన విద్యార్థులకు సత్కారాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కోటేశ్వర రావు మాట్లాడుతూ ఈ సత్కారాలు మిగిలిన విద్యార్థులకు ప్రేరణ కలిగించాలని కోరారు. కొత్తా సాయి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఈ కార్యక్రమాలు చేపడుతున్నామని మిగిలిన విద్యార్థులకు ఈ సత్కారాలు ప్రేరణగా ఉండాలని విద్యారంగంలో మన రాజాం వారు ముందు స్థానంలో ఉండాలని ఆకాంచారు. ఈ కార్యక్రమంలో స్నేహం సభ్యులు బీవీ అచ్యుత కుమార్, కొల్లా పార్థసారథి, కొత్త ప్రకాష్ రావు గారు,కొత్త శ్రీను, ఉప్పల ప్రసాద్, గట్టి పాపారావు, ఉల్లాకుల నీలకంఠేశ్వర యాదవ్, పింకీ చైతన్య, తిరుమలశెట్టిరావు, సీమకుర్తి రంగా, సీమకుర్తి నరసయ్య, కొత్త రమేష్, పొట్ట నాని, పొట్ట కళ్యాణ్ చక్రవర్తి, కొల్లూరి రవి మొదలగు సభ్యులు పాల్గొన్నారు. విద్యార్థులు మాట్లాడుతూ మేము కూడా వివిధ సేవల రంగంలో పాల్గొని మా వంతు కృషి చేస్తామని తెలియజేశారు.

## "యల్.బి.ఆర్.సి.ఈ లో అమేజాన్ వెబ్ సర్వీసెస్ పై శిక్షణా తరగతులు




**మైలవరం,జూన్ 23 (వార్తాప్రభ) :** స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (CSE) విభాగం మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్ (AI&DS) విభాగం వారి సంయుక్త ఆధ్వర్యంలో అమేజాన్ వెబ్ సర్వీసెస్ పై మూడు వారాల పాటు జరిగే శిక్షణా తరగతులు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ నెల 23 నుంచి జులై 12 వ తేదీ వరకు నిర్వహించే శిక్షణ తరగతులలో విద్యార్థులకు క్లౌడ్ కంప్యూటింగ్ లో ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాసం ద్వారా నైపుణ్యాలను అభివృద్ధి చేయడం, ఇందు లో ఇండస్ట్రీ భాగస్వామి అయిన Smart Bridge సంస్థతో సహకారంగా శిక్షణ ఇవ్వబడుతోంది. ఈ కార్యక్రమానికి సిహెచ్ యుక్తేష్ , డైరెక్టర్ అండ్ అకాడమిక్ ఇనిషియేటివ్, Smart Bridge వారు రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక టెక్నాలజీ రంగంలో క్లౌడ్ కంప్యూటింగ్ యొక్క ప్రాధాన్యతను తెలియజేస్తూ, విద్యార్థులు అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన నైపుణ్యాలను పొందాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ శిక్షణా శిబిరానికి డా. ఎస్. నాగార్జున రెడ్డి, CSE HOD మరియు డా. పి. భగత్ AI&DS HOD కన్వీనర్లుగా వ్యవహరిస్తు న్నారు. అలాగే డా. డి. వీరయ్య, సి ఎస్ ఇ విభాగానికి చెందిన ప్రొఫెసర్ గా సహకార కన్వీనర్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సి ఎస్ ఇ మరియు ఏఐ అండ్ డి ఎస్ విభాగాలకు చెందిన అధ్యాపకు ల పర్యవేక్షణలో ఈ శిక్షణ తరగతులు జరగనున్నాయి. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అమేజాన్ వెబ్ సర్వీసెస్ సాంకేతిక పరిజ్ఞానంతో తమ నైపుణ్యాలను మెరుగుపరచుకోనున్నారు.

## వైఎస్సార్ సీపీ యువత పోరు



**కాకినాడ, జూన్ 23 (వార్తాప్రభ) :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు కాకినాడ జిల్లా నేతలు యువత పోరు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం పార్టీ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టరు కార్యాలయం వరకు భారీ ర్యాలీతో వచ్చారు. కాకినాడ జిల్లా వైసీపీ అధ్యక్షుడు దాడిశెట్టి రామలింగేశ్వర రావు (రాజా) ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత పోరు కార్యక్రమం నిర్వహించామని చెప్పారు. రాష్ట్ర ప్రజలకు,యువతకు కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండు చేశారు. వివిధ సమస్యలపై తాము ఆందోళన నిర్వహిస్తుంటే సీఎం చంద్రబాబు తప్పుదారి పట్టించే విధంగా వైఎస్సార్ సీపీపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. అనంతరం జిల్లా కలెక్టరు కార్యాలయంలో జిల్లా కలెక్టరు షాన్ మోహన్ సగిలికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ వంగా గీత, మాజీ ఎమ్మెల్యేలు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి,నాగులపల్లి ధనలక్ష్మి, నాయకులు సుంకర శివ ప్రసన్న, దవులూరి దొరబాబు, జమ్మలమడక నాగమణి, రాగిరెడ్డి చంద్రకళ దీప్తి,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీయూడబ్ల్యూజే మాదే..

- వర్కింగ్ ప్రెసిడెంట్ వేణు మావుళ్ళయ్య



**విజయవాడ,జూన్ 23 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ తమదేనని,ఆ యూనియన్ పేరుతో ఆంధ్ర ప్రదేశ్ లో ఏ జిల్లాలో అయినా తమ యూనియన్ పేరుతో ఏపీయూడబ్ల్యూజే పేరుతో ఏ విధమైన కార్యకలాపాలైనా చేపట్టారో చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాక సంబంధిత వ్యక్తులు తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని ఏపీయూడబ్ల్యూజే వర్కింగ్ ప్రెసిడెంట్ వేణు మామిళ్లయ్య హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ లో 2024 లో"ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్"రిజిస్టర్ నెంబర్ 280/2024 గా చట్టపరంగా నమోదయ్యే కొనసాగుతుండగా మా యూనియన్ పేరుతో కొందరు వ్యక్తులు ఏపీయూడబ్ల్యూజే (హైదరాబాదులో రిజిస్ట్రేషన్ కాబడిన) పేరుతో ప్రభుత్వాన్ని ప్రజల్ని జర్నలిస్టులను మోసం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. తమకు తెలియకుండా తమ యూనియన్ పేరు వాడుకోవడం, లెటర్ ప్యాడ్స్, మా సంస్థ లోగోలు వేసుకొని దుర్వినియోగం చేస్తున్న వారిపై చట్టపరంగా సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ ను కలిసి సోమవారం వినతి పత్రం సమర్పించడం జరిగిందన్నారు. రాష్ట్ర విభజనకు ముందు వారి వ్యక్తిగత అవసరాలకు ఏపీయూడబ్ల్యూజేని అడ్డం పెట్టుకొని యాడ్స్ డైరీల రూపంలో అక్రమార్జనకు అలవాటు పడి కనీసం సంస్థకు జమా ఖర్చులు సైతం లెక్కలు చెప్పలేని వ్యక్తులు నేడు ఆంధ్ర రిజిస్ట్రేషన్ కలిగిన మా యూనియన్ పేరు ను ఉపయోగిస్తే ఉపేక్షించేది లేదని పత్రికా ముఖంగా హెచ్చరిస్తున్నా అన్నారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ పేరును బధనాం చేసేందుకు పత్రికా రంగంలో పనిచేసే దశాబ్దాల వయసు కలిగిన వారైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ని 23 జిల్లాలలో పత్రిక విలేకర్ల ను ఇంకా సభలో సమావేశాలు పేరిట డబ్బులు వసూలు చేయడం, పాత్రికేయుల మధ్య విభాగాలు సృష్టించడం వంటి సంఘ విద్రోహ చర్యలకు బరితెగిస్తే వాటి పర్యవసానం ఆయా ప్రాంతాలలో ఉన్న మా యూనియన్ నాయకుల సమక్షంలోనే చట్ట పర చర్యలు తీసుకుంటామని మరో నేత కే నమ్మయ్య హెచ్చరించారు.

## డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా ఘన నివాళులు

**తిరువూరు,జూన్ 23 (వార్తాప్రభ) :** తిరువూరు రాజుపేట 99వ బూతులో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ గారి బలిదాన్ దివస్ ఘనంగా నిర్వహించడం జరిగింది. భారత దేశ ఐక్యత, సమగ్రత, రాజ్యాంగ పరిరక్షణ కోసం తన ప్రాణాలనే అర్పించిన డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారి బలిదానాన్ని స్మరించుకుంటూ, ఈరోజు 23 జూన్ 2025న బలిదాన్ దివస్ గా మనం ఘనంగా నివాళులర్పించారు. దేవి రెడ్డి వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ , భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు. దేశ ఐక్యత కోసం " ఒకే రాజ్యం, ఒకే చట్టం" అనే నినాదంతో ముందుకు , 1953లో కాశ్మీర్ ప్రత్యేక హోదాకు వ్యతిరేకంగా చేపట్టిన ఉద్యమంలో అరెస్ట్ అయిన తర్వాత అనుమానాస్పద పరిస్థితుల్లో ఆయన మరణించారు. ఈ రోజు ఆయన త్యాగానికి గుర్తుగా దేశం ఆయన బలిదానాన్ని స్మరిస్తోంది. "డాక్టర్ ముఖర్జీ చూపించిన దిశలో నడుచుకుంటూ దేశ భవిష్యత్తును నిర్మించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉంది. దేశ ఐక్యత, చట్టాల సమానత్వం, రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉండాలి," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు



మాజీ పట్టణ పార్టీ అధ్యక్షులు నాళ్ల సురేష్ మాజీ అసెంబ్లీ కన్వీనర్ దారా మాధవరావు వడ్లపూడి సింహాచలం అన్నవరపు క్రాంతి కుమార్ అన్నపురెడ్డి వెంకటేశ్వరరావు సేకు నాగేశ్వరావు జవ్వాజి రత్నాకరు తదితరులు పాల్గొన్నారు.

## ఏర్పేడు చేరుకున్న యార్లగడ్డ అభిమానుల పాదయాత్ర



**గన్నవరం,జూన్ 23 (వార్తాప్రభ) :** గోవిందుని మొక్కులు చెల్లించుకునేందుకు యార్లగడ్డ అభిమానులు చేపట్టిన తిరుమల పాదయాత్ర సోమవారం మధ్యాహ్నానికి రేణిగుంట సమీపంలోని ఏర్పేడుకు చేరుకుంది. గన్నవరం నియోజకవర్గం నుంచి యార్లగడ్డ వెంకట్రావు ఎమ్మెల్యేగా విజయం సాధిస్తే కాలినడకన తిరుపతి వచ్చి మొక్కులు చెల్లించుకుంటామని యార్లగడ్డ అభిమానులు ఎన్నికల ముందు శ్రీవారికి మొక్కుకున్నారు. ఎన్నికల ఫలితాల అనంతరం వెంకట్రావు 37 వేల ఓట్ల పైచిలుకు భారీ మెజార్టీతో విజయం సాధించిన సంగతి తెలిసిందే. దీంతో వెంకట్రావ్ అభిమానులు శ్రీవారికి ముడుపులు చెల్లించుకునేందుకు గత ఏడాదికాలంగా ప్రయత్నిస్తూ ఉన్నా ఏదొక అవాంతరం ఎదురవటంతో వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు ఈనెల తొమ్మిదో తేదీ నూతక్కి సునీల్ ఆధ్వర్యంలో ఏడుగురు సభ్యుల బృందం విజయవాడ బెంజ్ సర్కిల్ వద్ద గల వినాయకుడి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం పాదయాత్ర గా తిరుమలకు బయలుదేరారు. గత 15 రోజుల్లో రోజుకు సగటున 26 కిలోమీటర్లు చొప్పున నడుస్తూ 400 కిలోమీటర్లు పూర్తి చేసుకుని సోమవారం మధ్యాహ్నానికి వీరి పాదయాత్ర ఏర్పేడుకు చేరుకుంది. మంగళవారం సాయంత్రం అలిపిరి చేరుకొని మెట్లమార్గంలో బుధవారం ఉదయానికి తిరుమల చేరుకుంటారు. 26 వ తేదీ స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. యార్లగడ్డ అభిమానులు కూచిపూడి కిషోర్, మాదల నానీబాబు, చిగురుపాటి సుమంత్, పరుచూరి నరేష్, చింతమనేని శ్రీకృష్ణ, నూకల సందీప్ లు పాదయాత్రలో పాల్గొన్నారు.

## ప్రైవేట్ విద్యా సంస్థల తీరుపై కలెక్టరుకు ఫిర్యాదు





**కాకినాడ,జూన్ 23 (వార్తాప్రభ) :** పేద ప్రజలకు అందించాల్సిన ఉచిత విద్య విషయంలో ప్రైవేట్ విద్యా సంస్థలు అవలంభిస్తున్న తీరు సరికాదని, ప్రభుత్వ ఉత్తర్వులను సైతం లెక్కచేయకుండా మొండి వైఖరితో ప్రవర్తిస్తున్న విద్యా సంస్థలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ నాయకులు చినబాబు,ఫ్రీ ఎడ్యుకేషన్ స్టూడెంట్స్ పేరెంట్స్ అసోసియేషన్ సభ్యులు డిమాండు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యా హక్కు చట్టం 12 1సి ప్రకారం ప్రైవేట్ స్కూల్స్ లో 25శాతం ఉచిత సీట్ల పథకానికి సంబంధించి స్కూల్ యాజమాన్యాలు అవలంభిస్తున్న తీరుకు నిరసనగా సోమవారం చినబాబు,ఫ్రీ ఎడ్యుకేషన్ స్టూడెంట్స్ పేరెంట్స్ అసోసియేషన్ సభ్యులు జిల్లా కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఎంపిక కాబడిన తాము పాఠశాల వద్దకు వెళ్ళి సీటు కోసం సంప్రదించగా పాఠశాలల యాజమాన్యం ఇష్టానుసారం మాట్లాడుతూ తమను ఫీజులు డిమాండు చేయడం జరుగుతుందన్నారు. ఫీజులు చెల్లించే స్తోమత లేకనే ఈ ఉచిత విద్య పథకాలను దరఖాస్తు చేసుకుని ఎంపిక కాబడిన తమ పట్ల పాఠశాల యాజమాన్యం ప్రవర్తిస్తున్న తీరు తమను ఎంతో బాధకు గురిచేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం చినబాబు మాట్లాడుతూ మన దేశంలో విద్య మీద కేవలం 5శాతం మాత్రమే లాభాలు ఆర్జించాలని చట్టం ఉందని, కాని ప్రైవేట్ విద్యా సంస్థలు ఆచట్టాన్ని తుంగలోతొక్కి విద్యార్థుల తల్లిదండ్రులను నిలువు దోపిడి చేస్తున్నారని, ప్రభుత్వం 25 శాతం ఉచిత సీట్లు పేదవారికి ఇవ్వాలని ఆదేశాల జారీ చేసినా కాని ఏ మాత్రం ఖాతరు చేయకుండా ఉచిత విద్యాకు ఎంపికైన విద్యార్థుల తల్లిదండ్రులను దుర్భాషలాడుతూ ఫీజులు డిమాండు చేయడం సమంజసం కాదని,దీనిపై ఉన్నతాధికారులు చొరవ తీసుకుని విద్యార్థులకు న్యాయం చేయాలని,అలాగే విద్య హక్కు చట్టాన్ని,జి.ఓ. నెం.1 పూర్తి స్థాయిలో అమలు చేయాలని,లేని పక్షంలో విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్న అధికారులపై,విద్యా సంస్థలపై కోర్టులలో న్యాయ పోరాటం చేస్తామని తెలిపారు. అంతకంటే ముందుగా జరుగుతున్న దోపిడిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫ్రీ ఎడ్యుకేషన్ స్టూడెంట్స్ పేరెంట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.సత్తిబాబు,వైస్ ప్రెసిడెంట్ నగేష్,సెక్రటరీ సుధీర్, జాయింట్ సెక్రటరీ దుర్గా భాస్కర్,ట్రెజరర్ దేవి,అడిషనల్ ట్రెజరర్ తేజశ్వి,అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు



**తిరువూరు,జూన్ 23 (వార్తాప్రభ) :** పట్టణం వర్షాకాలం ప్రారంభం కావటంతో వార్డుల్లో ప్రజలకు డ్రైనేజీ సమస్య కలవకుండా ముందస్తు చర్యలో భాగంగానగర నగరపంచాయతీ లో గల 20 వార్డుల్లో డ్రైనేజీల్లో నిలిచిపోయిన మురుగునీరు తొలగించి ప్రజలకు డ్రైనేజీ సమస్యను పరిష్కరించే చర్యలో భాగంగా సచివాలయం పరిధిలోని4 వార్డ్ లో 9 వార్డు సుగాలీ కాలనీ లో డ్రైన్ పూడిక తీసేపనులను స్వయంగా తానే పర్యవేక్షించిన మున్సిపల్ కమిషనర్ కె.మనోజ

## సుశీలమ్మకు నివాళులు అర్పించిన తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి



**విస్సన్నపేట,జూన్ 23 (వార్తాప్రభ) :** స్థానిక మండల తిరువూరు ఏఎంసీ వైస్ చైర్మన్ కుక్కడపు వెంకట నాగేశ్వరరావు మాతృమూర్తి సుశీలమ్మ ఆదివారం శివఐక్యం చెందడంతో తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు కూటమి సభ్యులు పరామర్శించారు. తొలుత సుశీలమ్మ చిత్రపటానికి సుగంధాది పరిమళాలు వెదజల్లే పూలతో నివాళులు అర్పించారు.

## "పాడా" లో గ్రీవెన్స్ కు 58 అర్జీలు



**పిఠాపురం, జూన్ 23 (వార్తాప్రభ) :** పిఠాపురం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (పాడా) కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో పాడా పీడీ ఏ.చైత్ర వర్షిణి పాల్గొని, పిఠాపురం పరిసర ప్రాంతాల ప్రజలు నుండి వివిధ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా పాడా పీడీ ఏ.చైత్ర వర్షిణి మాట్లాడుతూ పీజీఆర్ఎస్ కార్యక్రమంలో వివిధ అంశాలపై 58 అర్జీలు అందినట్లు తెలిపారు. ఇందులో రెవెన్యూ -19, మునిసిపాలిటీ -19, పిఆర్ -3,ఇతరములు -17 వచ్చాయన్నారు. ఈ అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలని, సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ వసంత మాధవి, పిఠాపురం తహసీల్దార్ గోపాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రేమల్లె గ్రామ తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షుడిగా కొల్లూరు చంద్రకాంత్



**హనుమాన్ జంక్షన్, జూన్ 23 (వార్తాప్రభ) :** గన్నవరం నియోజకవర్గం బాపులపాడు మండలం రేమల్లె గ్రామ తెలుగుదేశం పార్టీ నూతన కమిటీ ఎన్నిక ఆదివారం సాయంత్రం బాపులపాడు మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు దయాల రాజేశ్వర రావు, పార్టీ అబ్జర్వర్ పి.గోపీ చంద్ ఆధ్వర్యంలో జరిగింది. గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా కొల్లూరు చంద్రకాంత్, పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఈడే నారాయణ, ఉపాధ్యక్షుడిగా తొమ్మండ్రు వంశీ, కార్యనిర్వహణ కార్యదర్శులుగా సోదిమెళ్ళ కుమార్ బాబు, యనమదల వెంకట ప్రసాద్, మేకపోతుల సాంబశివరావు, ఆంగోతు, సత్యనారాయణ, చేబత్తిన సంపత్ కుమార్, పార్టీ కార్యదర్శులుగా పరికల రాంబాబు, యలమర్తి పరమానందం, తోమ్మండ్రు ప్రభాకర్ రావు, కోశాధికారిగా వడ్లపట్ల జానకిరామ్ నీ పార్టీ కమిటీగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 30 పడకల హాస్పిటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావు



**విస్సన్నపేట,జూన్ 23 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాలో తొలిసారి ఏర్పాటుచేసిన అవిన్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను తిరువూరు శాసనసభ్యులు కొలికిపూడి శ్రీనివాసరావు ప్రారంభించారు. 24 గంటలు ఎమర్జెన్సీ కేసులు చూడడం జరుగుతుంది అని జనరల్ ఎమర్జెన్సీ షుగర్ కేర్ కంటి సంబంధిత కేసులు తో పాటు పాము కాటు, విషపు కేసులు ఎనీ టైం మెరుగైన వైద్యం అందించేందుకు అందుబాటులో ఉండటం జరుగుతోందని షుగర్ వ్యాధి నిపుణులు డాక్టర్ కంటే సాగర్, కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ అఖిల రావిపాటి మీడియా సమావేశంలో తెలియజేశారు.

## డబుల్ ఇంజిన్ సర్కారు ఎలా ఉంటుందో చూపించాం: చంద్రబాబు

(మొదటిపేజీ తరువాయి)

తీసుకెళ్తాం. ప్రారంభోత్సవానికి మళ్లీ మూడేళ్లలో రావాలని ప్రధాని మోదీని కోరాం.

**బనకచర్లతో ఇబ్బందేం లేదు..** గోదావరి మిగులు జలాలు రెండు రాష్ట్రాలూ వాడుకోవచ్చు. ఏటా 3వేల టీఎంసీలు సముద్రంలోకి పోతున్నాయి. ఎంతగా వాడుకున్న 200 టీఎంసీలు మాత్రమే వాడుకోగలం. బనకచర్ల వద్ద ఎవరికీ ఇబ్బంది లేదు. గోదావరి జలాల వినియోగంతో 2 రాష్ట్రాలు బాగుపడతాయి.

రాయలసీమను హార్టీకల్చర్ హబ్‌గా మారుస్తాం. కోస్తాంధ్రను ఆక్వా కల్చర్ హబ్‌గా మారుస్తాం. ప్రజలపై ధరల భారం పడకుండా ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తున్నాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం. అదే రోజున ఆటో డ్రైవర్లకు కూడా ఆర్థిక సాయం చేస్తాం.

**P-4ను ఉద్యమ స్ఫూర్తితో తీసుకెళ్లాలి..** సమాజంలో ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయి. ధనవంతుడు ఇంకా ధనికుడు అవుతున్నాడు. పేదవాడు ఇంకా పేదరికంలోకి వెళ్తున్నాడు. మనతో పుట్టినవాళ్లు ఇంకా పేదరికంలోనే ఉన్నారు.

## డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళులర్పించిన బిజెపి శ్రేణులు





**శేరిలింగంపల్లి,జూన్ 23 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి నియోజకవర్గం హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలో గల హుడా కేఫ్ సెంటర్ లో హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి రాజు ముదిరాజ్ సమక్షంలో డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి (బలిదాన్ దివస్) సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి ఆయన చేసిన సేవలు స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించడమైనది.అలాగే హుడా కేఫ్ రోడ్డులో మొక్కలు నాటడం జరిగింది.ఈ సందర్భంగా హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ మాట్లాడుతూ భారతీయ జన సంఘ్ (పూర్వ బీజేపీ ) పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ భారతదేశం కోసం బలిదానమైన ఏకైక జాతీయ నాయకుడు ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం స్వదేశీయులు కాశ్మీర్ వెళ్లాలంటే పర్మిట్ తప్పనిసరి అని విధానం తీసుకువస్తే నా దేశం వెళ్లడానికి పర్మిట్ ఎందుకని ప్రశ్నిస్తూ "ఏక్ దేశమే,దో విధాన్,దో ప్రధాన్,దో నిశాన్ నహి చలేగా,నహి చలేగా అంటూ ఆర్టికల్ 370 రద్దు చేయాలని పోరాటం చేసిన మహనీయుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో కాశ్మీర్ 370 ఆర్టికల్ ను రద్దు చేసి,డాక్టర్ శ్యాంప్రకాష్ ముఖర్జీ కలలు కన్నా ఒకే దేశం,ఒకే జండా,ఒకే ప్రధాని విధానాన్ని తీసుకురావడం జరిగింది,డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ చూపిన మార్గంలో భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షులు శ్రీధర్ రావు,మాజీ కౌన్సిలర్,సీనియర్ నాయకులు రమణయ్య,బిజెపి జిల్లా మజ్దూర్ మోర్చా అధ్యక్షులు ఆళ్ల వరప్రసాద్,బీజేపీ నాయకులు సత్యనారాయణ రాజు,డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్,నాయకులు పాలెం శ్రీనివాస్ రావు,కుమార స్వామి,బాలరాజు,రామచంద్ర యాదవ్,ఎల్లయ్య, అఖిల్,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలకు కారణమవుతున్న విద్యుత్ స్తంభాలను వెంటనే మార్చాలి



**కుత్బుల్లాపూర్ జోన్ 23 (వార్తాప్రభ) :** గాజుల రామారం 125 డివిజన్ గాజుల రామారం గ్రామ చౌరస్తాలో రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డుకు అడ్డంగా ఉండి ప్రమాదాలకు కారణమవుతున్న విద్యుత్ స్తంభాలను సోమవారం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఏ ప్రాంతమైన అభివృద్ధి చెందాలంటే మౌలిక వసతులు, రవాణా వ్యవస్థలు అత్యంత కీలకమని, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా షాపూర్ నగర్ ఉషోదయ టవర్స్ చౌరస్తా, కుత్బుల్లాపూర్ మున్సిపల్ చౌరస్తా లతో పాటు గాజుల రామారం చౌరస్తాలను అభివృద్ధి పరిచామని అన్నారు. రోడ్డు విస్తరణ పనులు పూర్తయిన విద్యుత్ అధికారులను రోడ్డుపక్కకు స్తంభాలను మార్చకపోవడంపై అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడిన రోడ్డు విస్తరణలో అడ్డుగా ఉండి అనేక ప్రమాదాలకు కారణమవుతున్న విద్యుత్ స్తంభాలను వెంటనే పక్కకు మార్చాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు ఎం.లక్ష్మణ్, పి.యాదగిరి యాదవ్, పెంటయ్య, శివయ్య, గోవర్ధన్, సురేష్,పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, తెలంగాణ సాయి, సాయి బాబా, చెట్ల వెంకటేష్, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, వాహిద్, గోవర్ధన్ రెడ్డి, శివా నాయక్, ఆసిఫ్, చంద్ర గౌడ్, ప్రసాద్, జునైద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళదాం

***జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కో ఆర్డినేటర్ల సమావేశంలో పాల్గొన్న ఏనుగుల అర్జునరావు***

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 23 (వార్తాప్రభ ప్రతినిధి)** కొత్తగూడెం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలన్న ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ సూచనలతో ప్రతి గ్రామానికి, ప్రతి పట్టణాని రాజ్యాంగ పరిరక్షణకు జై సంవిధాన్ కార్యక్రమంపై అవగాహన కార్యక్రమంతో పాటుగా ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే తీసుకెళ్తామని ఏఐసీసీ సంవిధాన్ కమిటీ మెంబర్ ఏనుగుల అర్జున రావు అన్నారు. హైదరాబాద్ లోని గాంధీభవన్ లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కో ఆర్డినేటర్ల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతు ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్ రెడ్డి నేత్రుత్వంలోని ప్రజాప్రభుత్వం అందిస్తున్న పథకాలను విస్తృతంగా తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు నాయకులందరిని కలుపుకొని ముందుకు సాగుతామన్నారు.



## జాతీయవాద దార్శనికులు డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ!!

● డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఒక మహోన్నత దేశభక్తుడు ● డాక్టర్ ముఖర్జీ ఎల్లప్పుడూ 'భారత్ మాతా'కు నిజమైన కుమారుడు ● రామగుండం బిజెపి నేత కందుల సంధ్యారాణి





**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 23 (వార్తాప్రభ ప్రతినిధి)** జాతీయవాద దార్శనికులు డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ అని రామగుండం బిజెపి నేత కందుల సంధ్యారాణి కొనియాడారు. ఈ మేరకు సోమవారం డాక్టర్ ముఖర్జీ బలిదాన్ దివస్ పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జనగామ, ఎన్టీపీసీ ప్రాంతంలో మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కందుల సంధ్యారాణి హాజరై మొక్కలు నాటారు. అనంతరం ఆమె మాట్లాడుతూ......కాశ్మీర్ కోసం డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఎన్నో పోరాటాలు చేశారన్నారు. దేశవ్యాప్తంగా అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించి తన ప్రాణాలు అర్పించిన గొప్పవ్యక్తి ముఖర్జీ అని కొనియాడారు. ఏ లక్ష్యం కోసమైతే భారతీయ జనసంఘ్ స్థాపించబడిందో, ఏ సమస్య మీదనైతే వారు బలిదానం చేయడం జరిగిందో, ఏ సమస్య మీదైతే వారు మొదటి ఉద్యమం చేపట్టారో.. సరిగ్గా 75 సంవత్సరాల తర్వాత ఆర్టికల్ 370 రద్దు చేశారని తెలిపారు. డాక్టర్ ముఖర్జీ ఎల్లప్పుడూ 'భారత్ మాతా'కు నిజమైన కుమారుడుగా కీర్తింపబడతారు అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గుండబోయిన భూమయ్య, మిట్టపల్లి సతీష్, శ్రీనివాస్ శర్మ, వెంకటయ్య, రాజు, కనకరాజు, సాయిలు, శ్యామ్, శివకుమార్, కుమారస్వామి, విశ్వనాథ్, ప్రశాంత్, సుమన్, శ్రీకాంత్, నారాయణ, సంతోష్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించండి

**బిజెపి నేత రవికుమార్ యాదవ్ పిలుపు**






**శేరిలింగంపల్లి,జూన్ 23 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ పరిధిలోని మసీద్ బండ లో గల భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో గచ్చిబౌలి డివిజన్ ప్రభారి కేశవరావు,నియోజకవర్గ కన్వీనర్ రాఘవేంద్ర రావు,డివిజన్ అధ్యక్షులు శివాసింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గచ్చిబౌలి డివిజన్ నూతన కార్యవర్గ నియామకం కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా పాల్గొని నియమితులైన వారందరికీ నియామక పత్రాలు అందజేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే,ఇంఛార్జి రవికుమార్ యాదవ్,గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ మన కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని,మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో జరిగిన అభివృద్ధి, సంస్కరణలు సంక్షేమం గురించి బూత్ స్థాయి నుండి ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు,రాబోయే రోజుల్లో జరగబోయే జిహెచ్ఎంసి,అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికలు ఇలా ఏ ఎన్నిక జరిగిన గెలుపే లక్ష్యంగా పనిచేసి డివిజన్ లో కాషాయ జెండా ఎగరవేయాలని కోరారు,పదవులు పొందిన ప్రతి ఒక్కరూ కాలనీ సమస్యలపై,ప్రజా సమస్యలపై అధికార పార్టీని ఎప్పటికప్పుడు అభివృద్ధి విషయంలో నిలదీస్తూ,అందరూ సమిష్టిగా కలిసికట్టుగా పనిచేయాలన్నారు,డివిజన్ కు సంబంధించిన బూత్ కమిటీలను, శక్తి కేంద్ర ఇన్చార్జిలను నియమించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు.అనంతరం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ పార్టీ తిరుగులేని రాజకీయ శక్తిగా ఎదిగిందని పేర్కొన్నారు.పార్టీ పటిష్ఠంగా ఉన్నప్పుడే మనందరికీ మంచి బలం ఉంటుందన్నారు. కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా తాము అన్ని విధాల అండగా ఉంటామని,కార్యకర్తలే పార్టీకి పట్టు కొమ్మలు అని అన్నారు.నూతనంగా ఎన్నికైన గచ్చిబౌలి డివిజన్ నూతన కార్యవర్గ సభ్యులు పార్టీ మరింత బలోపేతంకు కృషి చేయాలని,ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు.గచ్చిబౌలి డివిజన్ పదవులు చేపట్టిన ఉపాధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి,హేమ నళిని,కిషన్ గౌలి,నరేందర్ యాదవ్,సంజీవ, సతీష్ గౌడ్,దుర్గారామ్,ప్రధాన కార్యదర్శులు సురేంద్ర ముదిరాజ్,బబ్లూ సింగ్,కార్యదర్శులు రంజిత్ పూరి, రీతిక,దినేష్ యాదవ్ కోశాధికారి లలిత సూర్య సత్య సుధా ,ఎస్టీ మోర్చ అధ్యక్షులు దేవరకొండ గోపాల్,మహిళా మోర్చ అధ్యక్షురాలు ఉదయలక్ష్మి,బీజేవైం అధ్యక్షులుగా సామ్రాట్ గౌడ్,మరియు బాధ్యతలు చేపట్టిన డివిజన్ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వసంత్ కుమార్ యాదవ్,మీన్ లాల్ సింగ్,నరేందర్ ముదిరాజ్,వరలక్ష్మి ధీరజ్,నరసింహ రావు,రవీందర్ రెడ్డి,నరేంద్ర గౌడ్, అమర్ యాదవ్,శ్యామ్ యాదవ్,శివా,విశ్వనాథ్,విశాల్ సింగ్,శ్యాంలేట్ నందు,సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఔట్ లెట్ సమస్య పరిశీలించిన ఏం.ఎల్. ఏ.గాంధీ



**శేరిలింగంపల్లి,జూన్ 23 (వార్తాప్రభ):** గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని లక్ష్మీ విహార్ ఫేస్ 2 కాలనీ యొక్క ఔట్ లెట్ సమస్య పై కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు జలమండలి అధికారుల తో కలిసి ఏసీపీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ పరిశీలించారు.. ఈ సందర్భంగా ఏసీపీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ లక్ష్మి విహార్ ఫేస్ 2 కాలనీ యొక్క ఔట్ లెట్ సమస్యకు శాశ్వత పరిష్కారం త్వరలోనే చూపుతామని,ఔట్ లెట్ సరిగ్గా లేకపోవడం వలన,కుంచించుకోపోవడం వలన కాలనీ లో మురుగు సమస్య తీవ్రమైనది అని,ఔట్ లెట్ ను సరి చేసి డ్రైనేజి సమస్య ను త్వరితగతిన పరిష్కరించాలని, కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులకు ఏసీపీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు అని,దీనికి శాశ్వత పరిష్కారంగా ఔట్ లెట్ సమస్యను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడలని, డ్రైనేజి మ్యాన్ హోల్ ల ను మరమ్మత్తులను చేపట్టి ఇబ్బంది లేకుండా చూడలని,మళ్లి పునరావృతం కాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని,ఎయిర్ టెక్ మిషన్ ద్వారా ప్రతి మ్యాన్ హోల్ లో చెత్త చెదారం లేకుండా పూడిక తీసి,నీటి ప్రవాహం సాఫీగా సాగేల చూడలని మ్యాన్ హోల్స్ ను మరమ్మత్తులు చెపట్టి అందుబాటులో కి తీసుకోవాలని అధికారులకు ఏసీపీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు డిజిఎం నరేందర్, మేనేజర్ అభిషేక్ మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్,నాయకులు మారబోయిన రాజు యాదవ్,ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,మంత్రి ప్రగడ సత్యనారాయణ,పద్మారావు, సత్యనారాయణ లక్ష్మీ విహార్ ఫేస్2 కాలనీ ప్రెసిడెంట్ రవీంద్ర ప్రసాద్ దూబే,వైస్ ప్రెసిడెంట్ గురు దత్తు,జాయింట్ సెక్రటరీ రఘువీర్ ట్రెజరర్ నర్సింహ రావు,మరియు విద్య సాగర్,రవి మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీపీసీలో నగర రాజభాష అర్ధ వార్షిక సమావేశం!!

● భాష భావోద్వేగాల వ్యక్తీకరణకు ఒక మాధ్యమం ● హిందీ భాషను ప్రచారం చేసిన సంస్థలకు అభినందనలు ● కంపెనీలో వీలైనంత ఎక్కువగా హిందీ భాషలో మాట్లాడాలి ● ఎన్టీపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత



**పెద్దపల్లి/ రామగుండం: జూన్ 23 (వార్తాప్రభ ప్రతినిధి)** ఎన్టీపీసీలో నగర రాజభాష అర్ధ వార్షిక సమావేశం టి.ఓ.ఎల్.ఐ.సి. ( టౌన్ అఫీషియల్ లాంగ్వేజ్ ఇంప్లిమెంటేషన్ కమిటీ) ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారత ప్రభుత్వ హోం మంత్రిత్వ శాఖ డిప్యూటీ డైరెక్టర్ అనిర్బన్ కుమార్ విశ్వాస్, ఎన్టీపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..... భాష భావోద్వేగాల వ్యక్తీకరణకు ఒక మాధ్యమం అని తెలిపారు. అన్ని భాషలను అనుసంధానించడానికి హిందీ భాష ఒక లింకుగా ఉపయోగపడుతుందని అన్నారు. హిందీ భాషా ప్రాచుర్యం కొరకు పోటీలు, వర్క్ షాప్స్, సమావేశాలు, కవి సమ్మేళనాలు, ఇతర కార్యక్రమాలను తరచూ నిర్వహించగలిగేలా హిందీ భాష వార్షిక క్యాలెండర్ ఉండాలని సూచించారు. కంపెనీలో వీలైనంత ఎక్కువగా హిందీ భాషలో మాట్లాడాలి అని సూచించారు. హిందీ భాషను ప్రచారం చేసిన సంస్థలకు అభినందనలు తెలిపి ఎస్బిఐ బ్యాంకుకు ప్రథమ, యూనియన్ బ్యాంకుకు ద్వితీయ, ఎన్టీపిసి కంపెనీకి తృతీయ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో రవీంద్ర కుమార్, అపర్ణ రెడ్డి, బిజోయ్ కుమార్ సిక్దార్, తదితరులు పాల్గొన్నారు.



వార్తా ప్రభ

# హైదరాబాద్

## భార్యతో గొడవపడి భర్త సూసైడ్.



**కూకట్ పల్లి, జూన్ 23(వార్తాప్రభ):** భార్యాభర్తల మధ్య గొడవలు చెలరేగడంతో భర్త ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ న ఘటన జగద్గిరిగుట్ట పీఎస్ పరిధిలోని హనుమాన్ నగర్ లో చోటుచేసుకుంది. జగద్గిరిగుట్ట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం జిల్లా ఏన్కూరు మండల్ ముళ్ళ పోచారం గ్రామానికి చెందిన నర్సింగరావు కుటుంబ సభ్యులతో కలిసి సుమిత్ర నగర్ లో లో నివాసం అంటూ ఆటో డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్నారు. భార్యాభర్తల మధ్య గొడవ చెల్లారేగడంతో హనుమాన్ నగర్ లోని తమ్ముడు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు.

## విహెచ్ఆర్ హరీష్ భాయ్ చేయూత!!

***ముస్లిం యువతి వివాహానికి 10వేల.రూ అందజేత***
***రామగుండం గడ్డపై అమెరికా సాబ్ సేవా కార్యక్రమమాలు***
***అన్నలా అన్నీ తానై ఆదుకుంటున్న మనసున్న మహారాజు***



**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 23 (వార్తాప్రభ ప్రతినిధి)** విహెచ్ఆర్ హరీష్ భాయ్ చేయూతను కనులారా చూస్తున్న రామగుండం ప్రజానీకం మానవత్వం ఫరిడవిల్లుతున్నది అని పరిమళిస్తున్నది అని హృదయమును చాటుకుంటున్నది అని వివిధ రకాలుగా కితాబును ఇస్తున్నారు. వివరాల్లోకి వెళితే తాజాగా సోమవారం రామగుండం నగరపాలక సంస్థ 8వ డివిజన్ పరిధికి చెందిన నిరుపేద ముస్లిం యువతి అంజుమ్ వివాహానికి విహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఎండి జాహిద్ పాషా ఆధ్వర్యంలో ముఖ్య అతిథులు తస్నీమ్ భాను అందజేశారు. ఈ సందర్భంగా వీరు ఇరువురూ మాట్లాడుతూ......రామగుండం గడ్డపై అమెరికా సాబ్ సేవా కార్యక్రమమాలు నిత్యం ఎంతోమందికి తోడ్పాటు, చేయూత, భరోసాను అందించడం గొప్ప విషయం అని కొనియాడారు. అన్నలా అన్నీ తానై ఆదుకుంటున్న మనసున్న మహారాజుగా కీర్తింపబడే కామెంట్లు సోషల్ మీడియా వేదికగా రావడం ఆనందాన్ని కలిగిస్తున్నదని అన్నారు. ఈ సేవా కార్యక్రమంలో రమణారెడ్డి, కృష్ణ స్వామి, శ్రీనివాసరావు, కరుణాకర్, పోచం, సాయి, గోపి, ఆరీఫ్, యాకూబ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సుప్రజ ప్రవీణ్ పుట్టినరోజు వేడుకలు....

***శుభాకాంక్షలు తెలియజేసిన జనసేన నాయకుడు ప్రేమ కుమార్...***



**కూకట్ పల్లి,జూన్ 23(వార్తాప్రభ):** చందానగర్ క్రిస్టల్ గార్డెన్ లో ఘనంగా సుప్రజ ప్రవీణ్ పుట్టినరోజు వేడుకలు సోమవారం జరిగాయి. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పాల్గొని సుప్రజా ప్రవీణ్ ని శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ పుట్టినరోజు వేడుకకు దుటా రవీంద్రనాథ్ ఠాగూర్, కమ్మెల నాని,వై .పాండురంగారావు,ఏకే. రావు, పుపల రాము,గాంధీ, వెంకట్, టి.సందీప్ పాల్గొని ప్రవీణ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## నిజాంపేట్ కార్పొరేషన్ లో ప్రజావాణి ఇలాగేనా నిర్వహించేది



**నిజాంపేట్ జూన్ 23 (వార్తాప్రభ) :** నిజాంపేట్ కార్పొరేషన్ కార్యాలయం లో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నామమాత్రంగా నిర్వహిస్తున్నారు. ప్రజావాణి అంటే మున్సిపల్ కమిషనర్, వివిధ విభాగాల అధికారులు సమక్షంలో ప్రజల ఫిర్యాదులు తీసుకొని పరిష్కరించే విధంగా నిర్వహించాలి కానీ ఒక వార్డ్ ఆఫీసర్ తో ఆరు బయట చైర్లు వేసి వచ్చిన ఫిర్యాదులు తీసుకొని స్టాంపేసి ఇవ్వడం ఇది ప్రజావాణి అంటారా నిజాంపేట్ కమిషనర్ సమాధానం చెప్పాలి అని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు? ఇప్పటికైనా అన్ని విభాగాల అధికారులతో కార్పొరేషన్ హాల్లో ప్రజావాణి నిర్వహించి ప్రజా సమస్యల ఫిర్యాదుల్ని తక్షణమే ప్రజావాణిలో పరిష్కరించే విధంగా ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

# ఎడిటోరియల్

## ఏపీలో యూపీ మోడల్.. యోగి సర్కారును ఆదర్శంగా చంద్రబాబు కీలక నిర్ణయం?

దేశంలోనే సుదీర్ఘకాలం సీఎంగా పనిచేసిన చంద్రబాబు.. తనకంటే ఎంతో జూనియర్ అయిన ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ విధానాలను అనుసరించాలని నిర్ణయించుకున్నట్లు చెబుతున్నారు. పరిపాలనలో సంస్కరణలతో అడ్మినిస్ట్రేటరుగా చంద్రబాబుకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉంది. దేశంలోనూ ఆయన పాలన విధానాలను చాలా మంది అభిమానిస్తారు. కానీ, ఆయన మాత్రం 8 ఏళ్లుగా ఉత్తరప్రదేశ్ ను పాలిస్తున్న బీజేపీ నేత యోగి ఆదిత్యనాథ్ పాలనను ఆదర్శంగా తీసుకోవాలని చెబుతున్నారని అంటున్నారు. అన్ని విషయాలు కాకపోయినా, ప్రధానంగా శాంతిభద్రతల అదుపు, అరాచకశక్తుల అణచివేతలో యోగి ఆదిత్యానాథ్ తీసుకున్న చర్యలను ఏపీలోనూ అమలు చేయాలని కూటమి సర్కార్ నిర్ణయం తీసుకుందని చెబుతున్నారు.రాష్ట్రంలో టీడీపీ–బీజేపీ–జనసేన సర్కారు అధికారంలో ఉంది. దాదాపు 14 ఏళ్లు సీఎంగా, మరో 15 ఏళ్లు ప్రతిపక్ష నేతగా పనిచేసిన చంద్రబాబు ప్రస్తుతం ముఖ్యమంత్రిగా పనిచేస్తున్నారు. అయితే గతంలో ఎన్నడూ లేనట్లు శాంతి భద్రతలను అదుపులోకి తీసుకువచ్చేందుకు యూపీ సర్కారు ఫార్ములాను అనుసరించాలని చంద్రబాబు నిర్ణయించడమే చర్చనీయాంశమవుతోంది. యూపీలో యోగి సీఎం అవ్వకముందు మాఫియా ముఠాలు పెట్రేగిపోయేవి. దందాలు, దౌర్జన్యాలతో రౌడీమూకలు ప్రజలను నానా అవస్థలకు గురిచేసేవారు. దోపిడీలు, దొంగతనాలకు హద్దే ఉండేవి కాదన్న ప్రచారం కూడా ఉంది. అయితే యోగి ఆదిత్యనాథ్ సీఎం అయ్యాక ఈ అరాచకశక్తులకు సింహస్వప్నమయ్యారు. నేరాలకు పాల్పడేవారిని నిర్ధాక్షిణ్యంగా ఎన్ కౌంటర్ చేయడం, బుల్‌డోజరులతో వారి ఆస్తులు, ఇళ్లను నేలమట్టం చేయడం వంటి తీవ్ర చర్యలు తీసుకున్నారు. దీంతో యోగి రెండో సారి ముఖ్యమంత్రిగా గెలవడమే కాకుండా, ప్రస్తుతం ఆ రాష్ట్రంలో అరాచకశక్తులు తోకముడిచాయని అంటున్నారు. ప్రజలు కూడా తమకు భద్రంగా ఉందని ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు పలు సర్వేలు నివేదిస్తున్నాయి.అయితే యూపీతో పోల్చుకుంటే ఏపీలో శాంతిభద్రతల సమస్య అంతలా లేకపోయినా, సోషల్ మీడియాలో అబద్ధపు ప్రచారం, మహిళలు, పిల్లలను కించపరిచే పోస్టింగులతో చికాకు కలిగిస్తున్నవారిని అదుపు చేయాలని ప్రభుత్వం భావిస్తోందని అంటున్నారు. అన్ని పార్టీల్లోనూ మహిళా నేతలు, నాయకుల కుటుంబ సభ్యులు సోషల్ సైకోల బాధితులుగా ఉంటున్నారని అంటున్నారు. ఇదే సమయంలో ఆడపిల్లలు, మహిళలపై నేరాలు పెరిగిపోతున్నాయి. చిన్నారులపైనా లైంగిక దాడులు జరుగుతున్నాయి. ఈ తరహా నేరాలపై కఠినంగా వ్యవహరిస్తున్నా అదుపులోకి రావడం లేదని అంటున్నారు. రౌడీ షీట్ తెరుస్తామని బెదిరిస్తున్నా ఆడబిడ్డలపై దాడులు ఆగడం లేదని చెబుతున్నారు.ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారని అంటున్నారు. ఉత్తరప్రదేశ్ లో యోగి సర్కారు అనుసరిస్తున్న విధంగానే ఏపీలోనూ కొన్ని కఠిన నిర్ణయాలు అమలులోకి తీసుకురావాలని భావిస్తున్నట్లు చెబుతున్నారు. కాకపోతే, బుల్‌డోజర్ లతో ఆస్తుల కూల్చివేత, ఎన్ కౌంటర్ చేయించడం వంటి పద్ధతులకు దూరంగా నేర మనస్తత్వం ఉన్నవారిని అదుపులోకి తేవాలని భావిస్తున్నారు. నేరాలు, తప్పుడు ప్రచారాలు చేస్తున్న వారికి సంక్షేమ పథకాలు నిలిపివేయాలన్న నిర్ణయానికి చంద్రబాబు వచ్చినట్లు చెబుతున్నారు.ఈ నిబంధన అమలులోకి తెస్తే విపక్షం వైసీపీ చేసే సోషల్ మీడియా ప్రచారానికి అడ్డుకట్ట వేయవచ్చని టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు ఆలోచనగా చెబుతున్నారు. మాజీ సీఎం జగన్ పల్నాడు పర్యటన సందర్భంగా 'రప్పా.. రప్పా.. నరుకుతాం' అన్న పోస్టర్లు దర్శనమివ్వడంతో రాజకీయ ముసుగులో ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తే కఠినంగా వ్యవహరిస్తామనే సంకేతాలిచ్చినట్లు అవుతుందని అంటున్నారు. పథకాలు నిలిచిపోతాయంటే కుటుంబ సభ్యుల ఒత్తిడితో చాలా మందిలో మార్పు వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. దీంతో ఏపీ సీఎం చంద్రబాబు కూడా యోగి ఫార్ములాకు ఫిదా అయ్యారని బీజేపీ ప్రచారం చేస్తోంది.

## పాఠశాలకు ఫ్రిడ్జ్ బహుకరణ



**ఇబ్రహీంపట్నం, జూన్ 23(వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి పట్టణం రైల్వేస్టేషన్ సమీపంలో గల కృష్ణచేతన్ యూపీ పాఠశాలకు బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ మారాసు కృష్ణమోహన్ మంచినీటి కూలింగ్ ఫ్రిడ్జ్ ను బహుకరించారు. స్కూల్ యాజమాన్ విజ్ఞప్తి మేరకు తన సహచరులతో కలిసి అందజేశారు.స్కూల్ కి ఎటువంటి సహకారం నాకు కావలసిన అందిస్తామని కృష్ణమోహన్ తెలిపారు. ఇలాంటి మంచి కరానికి సహకరించిన తన మిత్రులకు మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు,ఈ కార్యక్రమంలో మైలవరం ఆర్ ఎస్ ఎస్ ఇంచార్జి సూరినీడి సూరజ్,ఉప్పల వెంకట రమణ కుమార్,మొరమురి దుర్గ,కన్నా నాగరాజు, చల్లా ఆంజనేయులు,వేమూరి వెంకట్,కొమరవల్లి ప్రకాశరావు, కరుకుమల్లి సత్యవతి, నడకుదీటి కృష్ణంరాజు,నక్క రమేష్ , పాల్గొన్నారు.

## మేలైనది క్రమశిక్షణ




వెలలేనిది సమయము
చేసుకోకు వ్యర్థము
నవనీతం హృదయము
చేయవద్దు గాయము
విలువైనది స్నేహము
తలపెట్టకు ద్రోహము
ఆశ్రయిస్తే గనుక
చేయాలోయ్! న్యాయము
క్రమశిక్షణ ఉంటే
జీవితాన ఉదయము
లేకుంటే మాత్రము
అవుతుందోయ్!పతనము
కన్నోళ్లకు కష్టము
తేకూడదు నష్టము
చేస్తున్న పనిలోన
ఉండరాదు జాప్యము

**గద్వాల సోమన్న,**
9966414580

# మాదకద్రవ్యాల వినియోగంతో జీవితాలు చిన్నాభిన్నం.

- మాదకద్రవ్యాల వినియోగంపై టోల్ ఫ్రీ నంబర్ 1972కు కాల్ చేసి సమాచారం అందించండి.
- సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడును.
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గోపి




**మచిలీపట్నం జూన్ 23 (వార్తాప్రభ ప్రతినిధి)** గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగంతో సమాజంలోని యువత తమ జీవితాలను చిన్నాభిన్నం చేసుకోకుండా వాటికి దూరంగా ఉండాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గోపి కోరారు.అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా సోమవారం కృష్ణాజిల్లా న్యాయశాఖ ఆధ్వర్యంలో నగరంలో జిల్లా కోర్టు నుండి బస్టాండ్ వరకు ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ ర్యాలీలో కృష్ణా జిల్లా ప్రధాన న్యాయమూర్తితో పాటు ఇతర న్యాయమూర్తులు, న్యాయవాదులు పాల్గొని మదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు.అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ సమాజంలోని కొన్ని అసాంఘిక శక్తుల వల్ల యువత తప్పుదారి పట్టి మాదకద్రవ్యాలకు బానిసై జీవితాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారని, తల్లిదండ్రులు వారి పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి మంచి భవిష్యత్తును అందించడానికి కృషి చేయాలన్నారు.వ్యవస్థపరంగా మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడంలో జాతీయ, రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థలు, ఇతర స్వచ్ఛంద సంస్థలు కృషి చేస్తున్నాయని, అదేవిధంగా వాటిని అరికట్టడంలో తల్లితండ్రుల పాత్ర కూడా ఎంతో కీలకమన్నారు. ప్రతి నేరం ఘోరం వెనుక ఈ మాదకద్రవ్యాల వినియోగం ముఖ్య భూమిక పోషిస్తుందని, యుక్త వయసుకు వచ్చిన వారి పిల్లల ప్రవర్తనపై ప్రత్యేక దృష్టి అవసరమన్నారు. వారిలో అనుమానాస్పద ప్రవర్తన గుర్తించినట్లయితే వారితో స్నేహపూర్వకంగా వ్యవహరించి వివరాలు రాబట్టాలని, మత్తు పదార్థాలకు బానిస అయినట్లు అనుమానిస్తే వెంటనే వారికి అందుకు సంబంధించిన పునరావాస కేంద్రంలో కౌన్సిలింగ్ ఇప్పించేందుకు నిస్సంకోచంగా ముందుకు రావాలని సూచించారు. మారకద్రవ్యాల నిల్వలు, వినియోగంపై ప్రజలకు ఎలాంటి సమాచారం ఉన్నా టోల్ ఫ్రీ నంబర్ 1972 కు కాల్ చేసి సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.వి.రామకృష్ణయ్య, మచిలీపట్నం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పోతురాజు, ఇతర న్యాయమూర్తులు, అధికారులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు, కర్షకులకు, గోమాతలకు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అనుబంధ క్లబ్ వారి ఉదయాస్తమ సేవలు








**విజయవాడ పశ్చిమ జూన్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్ లో భాగంగా ఆదివారం వాసవీ క్లబ్ విజయవాడ కామధేనువు వారి ఆధ్వర్యంలో సి వి ఆర్ ఫ్లై ఓవర్ పక్కన ఉన్న శ్రీ కరుమారి అమ్మన్ శక్తి పీఠంలో ఉదయాస్తమాన సేవలు నిర్వహించారు.రెండు సిమెంట్ బెంచీలు మానసిక దివ్యాంగులను ప్రారంభ దశలోనే గుర్తించే కిట్ ధాతలు – తాడికొండ సాయి కుమార్, కోట రమేష్,చేతులు మీదుగా అందించారు. ఐతే గోమతలు గంగడోలు, కొమ్ములు రుద్దుకోడానికి గరుకు స్తంభం ప్రతిష్టపన – శనగపల్లి రమ లక్ష్మీ దేవి జ్ఞాపకార్థం. ధాత – శనగపల్లి అరవింద్ ప్రతిష్టించారు. అలాగే చెప్పులు కుట్టే వారికి ఉపయోగపడే గొడుగు వితరణ,మన శక్తి దేశభక్తి కార్యక్రమంలో భాగంగా లిమాజీ సైనికులకు సన్మానం కార్యక్రమంలో భాగంగా దుడ్డు రమణ రావు ని ఘనంగా సన్మానించారు.సభ్యులు అందరూ సకాలంలో పాల్గొనీ ఎంతో ఉత్సాహంగా కార్యక్రమాన్ని జయప్రదం చేసిన వారందరికీ క్లబ్ అధ్యక్షుడు డి వంశీ కృష్ణ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. చనుమోలు వెంకట్రావు ఫ్లైఓవర్, నియర్ సి ఎన్ జి గ్యాస్ కంపెనీ సమీపంలో వున్న శ్రీ దేవీ కరుమారి అమ్మన్ శక్తి పీఠం ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి క్లబ్ విజయవాడ కామధేనువుఅధ్యక్షులు డి వంశీ కృష్ణ , కార్యదర్శి టి సాయి కుమార్, కోశాధికారి కే రమేష్ బాబు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ కార్యాలయంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహణ



**విజయవాడ పశ్చిమజూన్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ కార్యాలయంలోవిద్యార్థిని విద్యార్థులు యోగాభ్యాసాలు అనుసరిస్తూ ఆసనాలు వేసి వాటి యొక్క ఆరోగ్య ప్రయోజనాలు వివరించారు. అనంతరం సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి సాయి వినయ్ కుమార్ కు నెల్సన్ మండేలా ఇన్స్పిరేషన్ అవార్డు 2025 ప్రముఖులు సూర్యనారాయణ వి.వి సుంకర హోటల్ మేనేజర్ హయత్ ప్లేస్, గాడి దుర్గ డైరెక్టర్ ఆఫ్ సేల్స్ హయత్ ప్లేస్, పట్నాల హరిబాబు ప్రముఖ బీసీ సంక్షేమ నాయకులు చేతుల మీదుగా అవార్డు తన మాతృమూర్తి శ్రీమతి రాజరాజేశ్వరి దేవి సంస్థ అధ్యక్షురాలు ఆధ్వర్యంలో అందుకోవడం జరిగింది. అనంతరం ప్రముఖులు మాట్లాడుతూ చిరు ఉద్యోగి అయినప్పటికీ ఎన్నో సమస్యలను ఎదుర్కొంటూ ఎందరో ప్రముఖుల ప్రశంసలు పొందుతూ పురస్కారాలు, ప్రశంస సత్కారాలు, అవార్డులు రాష్ట్ర ప్రభుత్వం,ప్రముఖ సంస్థల చేత అందుకుంటూ తన తల్లి ఆశీర్వాదంతో ఎంతోమంది పేద విద్యార్థిని విద్యార్థులకు విద్యా, పౌష్టికఆహార, వైద్యం వంటి ఎన్నో సేవలు ఉచితంగా అందిస్తూ ఐకమత్యం, సంస్కృతి సాంప్రదాయాలు, ఆటపోటీలు వారితో సేవల పట్ల అవగాహన అందిస్తూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నా రని వినయ్ ని పలువురు కొనియాడారు. ఇటువంటి సంస్థకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి సేవల ప్రతిఫలం లభిస్తుందని ఇంకా దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తే మరెన్నో సేవా కార్యక్రమాలు సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తారని పలు విధాలుగా ప్రశంసించిన తర్వాత విద్యార్థిని విద్యార్థులకు పుస్తక బ్యాగులు పుస్తకాలు అందించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖులకు స్వామి వివేకానంద చిత్రపటాన్ని అందించారు. అండమని మల్లేశ్వరరావు, జయలక్ష్మి, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# గోవులు రోడ్డుపై వదిలిన యజమానులకు రూ 10 వేలు జరిమానా అటకెక్కిన హెచ్చరికలు

***గిట్టుబాటు కానీ హెచ్చరికలు మాకెందుకు... కామధేనువు లాంటి కబేలా ఉండగా కబేలా లో విధులు వదిలి బయటకు రాలేని వి ఎమ్ సి అధికారులు***





వార్తాప్రభ
రోడ్లపై ఆవులను వదిలిన యజమానులకు రూ. 10,000 జరిమానా

**విజయవాడ పశ్చిమ జూన్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ మున్సిపల్ కమిషనర్ ధ్యాన చంద్ర తొలిపొద్దు తో పోటీ పడుతూ విజయవాడ నగరంలో ఎక్కడ సమస్యలు ఉంటే అక్కడ వాలి పోతున్నారు. పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా అమలు చేయాలని ఆయన నిత్యం తపన పడుతున్నారు. ఆయనతో పాటుగా పలువురు అధికారులు కూడా పనులు చేయిస్థానికి పరుగులు తీశారు. అందరూ తనలాగే పాటు పడుతున్నారనే భ్రమలో వి ఎమ్ సి కమిషనర్ ఉన్నట్టున్నారు. కానీ ఆయన జారీ చేసిన కొన్ని పనుల అస్సలు అమలు కావడంలేదని నగర వాసులు ఆరోపిస్తున్నారు. ఎందుకంటే గతనెల్లో రోడ్డుపై ఆవులు వదిలిన యజమానులకు రూ 10 వేలు జరిమానా అంటూ ఆయన పత్రికా ముఖంగా ప్రకటించారు. ఈ విషయంపై ""వార్తా ప్రభ దిన పత్రిక"" లో లి"పదే పదే హెచ్చరికలేనా ఈ సారైనా పక్కాగా అమలు జరిగేనా..."అంటూ అనుమానం వ్యక్తం చేస్తూ వార్త ప్రచురితమైంది. కానీ అది అనుమానం కాదని నిజమేనని చెప్పాల్సిన వస్తుంది. ఎందుకంటే విజయవాడ నగరంలో రోడ్లుపై తిరుగుతున్న ఎన్ని గోవుల యజమానులకు జరిమానా విధించారో తెలియక ప్రజల్లో ఆ.. ఇదంతా ఉత్తుత్తి ప్రకటనలే అనే నిర్లప్తత చోటు చేసుకుంది. ఐతే గోవులు పై నిఘా ఉంచి వాటి యజమానులు ఎవ్వరనేది గుర్తించే బాధ్యత ఉన్న అధికారులు కామధేనువు లాంటి కబేలా ఉండగా రోడ్డుపై తిరుగుతున్న గోవులు జోలికి ఎందుకు దండగ అనే ధోరణి తో బహిరంగంగా తిరుగుతున్న గోవులు నియంత్రణ అటకెక్కించారని ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయంలో మున్సిపల్ కమిషనర్ చొరవ తీసుకోవాలని నగర వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.



# మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉన్న కూటమి ప్రభుత్వం

***మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫారుక్***

***మంత్రి ఫారుక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన అల్తాన్ బాబా***



**ఇబ్రహీంపట్నం, జూన్ 23(వార్తా ప్రభ ప్రతినిధి):**ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు రాష్ట్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి ఎన్ఎండి ఫారుక్. సోమవారం నాడు సూఫీ మత గురువులు మరియు హజ్రత్ సయ్యద్ షాబూఖారీ ఆస్థాన పీఠాధిపతి అల్తాఫ్ బాబా మంత్రి ఫారుక్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మైనార్టీల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, వక్ఫ్ బోర్డ్ ఆస్తులను కాపాడాలని మంత్రిని కోరారు అల్తాఫ్ బాబా. ఈ సందర్భంగా మంత్రిని శాలువాతో సత్కరించారు అల్తాఫ్ బాబా.అనంతరం మంత్రి ఫారుక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నారని స్పష్టం చేశారు. వారి సంక్షేమానికి బడ్జెట్లో ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నట్టు తెలిపారు. అదేవిధంగా వక్ఫ్ బోర్డు భూములు అన్యాకాంతం కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని.. తెలిపారు. ముస్లింల సంక్షేమానికి సంబంధించిన సలహాలు సూచనలు అందజేయాలని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అన్ని విధాల అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముస్లిం మైనార్టీ నాయకులు ఫారూఖ్ షూబ్లి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కనకదుర్గమ్మ వారి స్థలాలు ఆక్రమణల క్రయ విక్రయాలు నిలుపుదల పై సమీక్ష

**కాలయాపన కాదు ఇక కార్యాచరణ వైపుగా అడుగులు**



**విజయవాడ పశ్చిమ జూన్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**చేస్తూ కేదారేశ్వరపేట – లోటస్ ప్రాంతం లో 11.54 ఎకరాల శ్రీ కనక దుర్గఅమ్మవారి భూములు ఆక్రమణ కు గురి అయిన విషయం లో సదరు భూములలో వెలసిన కట్టడాల క్రయ విక్రయాలు నిలుపుదల చేస్తూ 22A 1C నిషేధిత జాబితా లో చేర్చడంపై రెవిన్యూ, స్థాంప్స్ ,రిజిస్ట్రేషన్, నగర పాలక సంస్థ లతో సమన్వయం గురించి సోమవారం సాయంత్రం ఆలయ కార్యనిర్వాహణాధికారి వి. కె. శీనానాయక్ దేవాలయ లీజెస్, ల్యాండ్ విభాగం సిబ్బందితో సమీక్ష జరిపారు.సత్యనారాయణపురం పాత సర్వే నెంబర్ 118,ఆర్. ఎస్. నెంబర్ 112 లో గల ఈ భూమి సంరక్షణ కోసం ఈవో శీనానాయక్ నడుంబిగించారు. ఇక కాలయాపన కాదు కార్యాచరణ వైపుగా అడుగులు వేస్తున్నారు.సుమారు 200 కోట్ల రూపాయల విలువైన ఈ భూమి వ్యవహారం పై దేవస్థానం నుండి ఎటువంటి కాలయాపన లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఈవో ప్రకటించారు. ప్రసారమాధ్యమాలు, ప్రజా వేగులు ఈ అమ్మవారి భూ సంరక్షణ కోసం ఎంతగానో సహకరిస్తున్నారని తెలిపారు. మహా మండపం దిగువ ప్రాంతంలో స్థలాభావ సమస్య పరిష్కారం కొరకు ఆలయ ఇంజినీరింగ్ అధికారులతో ఈవో శీనా నాయక్ సమావేశం జరిపారు. నూతన అన్న ప్రసాదం భవననిర్మాణం, లడ్డు పోటు నిర్మాణం ప్రాంతాలలో ఇంకా స్థల సేకరణ సాధ్యా సాధ్యాలు గురించి విచారణ చేసారు.. ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు కోటేశ్వరరావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# మారెమ్మ దేవాలయానికి 10 వేలు మరియు టీవీ బహుకరణ




**ఇబ్రహీంపట్న,జూన్ 23 (వార్తా ప్రభ ప్రతినిధి):** పశ్చిమ ఇబ్రహీంపట్నం పెట్రోల్ బంక్ సమీపంలోని మారెమ్మ దేవాలయానికి భారత్ పెట్రోల్ బంక్ యజమాని రాజశేఖర్ టీవీ మరియు 10,116 లు ఆర్థిక సాయన్ని అందజేశారు. గుడి కమిటీ సభ్యులకు కొండపల్లి మున్సిపాలిటీ టీడీపీ ప్రధాన కార్యదర్శి రావి మణిరాజ్(ఫణి), 21 వ వార్డు టిడిపి నాయకులు జల్లీ కాంతారావులు చేతుల మీదుగా అందజేశారు.ఆలయ అభివృద్ధికీ సహకారం అందించిన రాజశేఖర్ కు ధన్యవాదములు తెలిపారు కమిటీ సభ్యులు.దేవాలయం అభివృద్ధికీ సహకారం అందించాలని కోరారు. తమ దేవాలయానికి సాయం అందించేందుకు కృషి చేసిన రావి ఫణి, కాంతారావులకు దేవాలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల ఆలయం కమిటీ సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

**జగ్గయ్యపేట జూన్ 23 (వార్తప్రభ)** విజయవాడలో ప్రసిద్ధిగాంచిన ఇంద్రకీలాద్రిపై ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం అభివృద్ధి, భక్తుల సౌకర్యాలపై దృష్టి సారిస్తూ దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆలయ అభివృద్ధి కమిటీ సమీక్ష సమావేశంలో ఎంపీ కేశినేని శివనాద్ (చిన్ని) తో కలిసి జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు, పునర్నిర్మాణ పనులు, భక్తులకు మరింత మెరుగైన వసతుల కల్పన వంటి అంశాలపై చర్చ జరిగింది.ఈ కమిటీ సమావేశంలో ఆలయ అధికారులు, దేవస్థానం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బెజవాడ శ్రీ కనకదుర్గమ్మ గుడి అభివృద్ధికి విజన్ 2047

**భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మాస్టర్ ప్లాన్**
**భక్తుల మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి**
**దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**
**ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని**



**విజయవాడ పశ్చిమ జూన్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానంలో భక్తులకు మరింత మెరుగైన సేవలను అందించడంతో పాటు దీర్ఘకాలిక అభివృద్ధి ప్రణాళికలను అమలు చేస్తూ 2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందిస్తున్నామని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ చిన్ని అన్నారు . మాస్టర్ ప్లాన్ అమలుకు చర్యలు తీసుకుంటున్న క్రమంలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) ప్రిన్సిపల్ సెక్రటరీ వినయ్,పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ,దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, ఆలయ ఈవో శీనా నాయక్ దేవస్థానం ఈఈ లు తదితరులతో సోమవారం క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. అనంతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రస్తుతం ఆలయంలో జరుగుతున్న వివిధ పనుల గురించి అధికారులు మంత్రి కు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని రాబోయే యాబై ఏళ్ల అవసరాలకు తగ్గట్లు శాశ్వత ప్రాతిపదికన పలు అభివృద్ధి పనులను చేపట్టేందుకు బృహత్తర ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 లో భాగంగా దుర్గమ్మ ఆలయం లో భక్తులకు మరిన్ని మెరుగైన సౌకర్యాలను కల్పించడానికి కుమ్మరిపాలెం సెంటర్ నుంచి ఆలయానికి అనుసంధానంగా ఘాట్ రోడ్డు ఏర్పాటు ,క్యూ లైన్ల ఆధునీకరణ,వాహనాల పార్కింగ్, ప్రసాదాల పోటు, అన్నప్రసాద కేంద్రం, కేశఖండనశాల, వెయిటింగ్ హాల్, రెస్ట్ రూమ్స్, ఎస్కలేటర్లు మరియు లిఫ్టుతదితర అభివృద్ధి పనులను శాశ్వతంగా నిర్మాణం చేపట్టేలా ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామని తెలిపారు .దుర్గమ్మ గుడి పరిసరాలలో ఆధ్యాత్మికతను పెంపొందించి పర్యావరణాన్ని పరిరక్షించే విధంగా అనుకూల కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. దుర్గమ్మ గుడి అభివృద్ధికి సంబంధించిన డిపిఆర్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు పరిశీలించి ఆలయ అభివృద్ధిపై సలహాలు సూచనలను అందజేస్తున్నారని వెల్లడించారు. పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి నేతృత్వంలో స్కూల్ ఆఫ్ ప్లానింగ్ ఆర్కిటెక్చర్ ఆఫ్ విజయవాడ వారిచే బృహత్తర ప్రణాళిక రూపొందిస్తున్నారని అన్నారు. మరోమారు ఎమ్మెల్యే సుజనా చౌదరి సమక్షంలో సమీక్ష ఏర్పాటు చేసి సమగ్రమైన ప్రణాళికను సిద్ధం చేస్తామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు.. సమన్వయంతో అభివృద్ధి చేస్తాంఎంపీ కేశినేని శివనాద్ చిన్ని దుర్గమ్మ ఆలయాన్ని ఆధ్యాత్మికతతో పాటు ఆధునికతను అనుసంధానం చేసి దీర్ఘకాలిక అభివృద్ధి ప్రణాళికలను రూపొందిస్తున్నామని అన్నారు భక్తులకు అందుబాటు సౌకర్యాలను మరింత మెరుగుపరచడం వంటి అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి , ఎమ్మెల్యే సుజనా చౌదరి సంబంధిత శాఖలు ప్రత్యేక దృష్టి సారించాయన్నారు. అన్ని విభాగాలను అనుసంధానం చేసి సమన్వయంతో దుర్గమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు కోటేశ్వరరావు, రాంబాబు, సిద్ధార్థ కళాశాల డైరెక్టర్ బీ పాండురంగారావు, రిటైర్డ్ ఇంజనీర్ నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు..

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు అందజేసిన శ్రీరాం ధనుంజయ్ (చిన్నబాబు).



**జగ్గయ్యపేట జూన్ 23 (వార్తప్రభ)** పట్టణానికి చెందిన కూర్మాల రాధాకృష్ణ అదేవిధంగా జిడుగు లక్ష్మీపతి లు ఇటీవలే అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని చికిత్స అనంతరం డిచ్చార్జ్ అయిన తర్వాత బిల్లులను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సిఫార్సు లెటర్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి అప్లై చేయగా సోమవారం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను కూర్మాల రాధాకృష్ణ 46,150/- అదేవిధంగా జిడుగు లక్ష్మీపతి 30,000/- వేల రూపాయల చెక్కులను ఈరోజు శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య నివాసంలో వారి సోదరులు శ్రీరాం ధనుంజయ్ చిన్నబాబు చేతుల మీదుగా బాధితుల కుటుంబ సభ్యులకు అందజేశా.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య కి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గింజుపల్లి రమేష్, మేక వెంకటేశ్వర్లు, ఏలూరి గోపాలరావు, తాళ్లూరి వెంకటేశ్వర్లు, మారెపల్లి భాషా,సయ్యద్ అన్వర్, తూమాటి కృష్ణ, ముత్యాల శేషగిరి రావు తదితరులు పాల్గొన్నారు.

## త్రిబుల్ ఐటీ సీట్లు సాధించిన లుంబిని విద్యార్థులు




**చేజర్ల జూన్ 23 (వార్తాప్రభ)** ఐఐఐటిలో చేజర్ల లుంబిని విద్యాలయం విద్యార్థులు షేక్ ఆఫ్రిన్ తాజ్ మెంటా లహరి లు సీట్లు సాధించడం జరిగినది.ఈ సంధర్బంగా ఆ పాఠశాల ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు హర్షం వ్యక్తంచేశారు.అలాగే లుంబిని యాజమాన్యం త్రిబుల్ ఐటీ లో సీట్లు సాధించిన విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియ జేశారు. అలాగే ప్రతి పోటీ పరీక్షలలో చేజర్ల మండలంలో లుంబిని విద్యాలయం విద్యార్థులు మండల స్థాయిలో నియోజకవర్గ స్థాయిలో జిల్లా స్థాయిలో ర్యాంకుల సాధిస్తూ అలాగే ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను బోధిస్తూ పాఠశాల పేరుని నిలబెడుతున్నారని మండల ప్రజలు ఆ పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కొనసాగిన వార్డు సచివాలయ ఉద్యోగుల ఆందోళన



**జగ్గయ్యపేట జూన్ 23 (వార్తప్రభ)** గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు బదిలీల కొరకై జీవో నెంబరు 5 ను ప్రభుత్వం తీసుకువచ్చింది ఈ జీవోలో సొంత మండలంలో ఏ ఉద్యోగి కి పోస్టింగ్ ఇవ్వరాదు అనే నిబంధన ఉన్నది . అందువల్ల పట్టణ ప్రాంతంలో మరియు ఆ పట్టణ రెవెన్యూ మండల రూరల్ లో నివసించే వార్డు సచివాలయ ఉద్యోగి అర్బన్ లో ఎప్పటికీ ఉద్యోగం చేసే అవకాశం లేదు కాబట్టి ఎంతో ఆందోళన చెందారు ,కాబట్టి జగ్గయ్యపేట మున్సిపాలిటీ సచివాలయ ఉద్యోగులందరూ మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన చేసి వినతి పత్రాన్ని జగ్గయ్యపేట మండల డిప్యూటీ తాహిసిల్దార్ కి ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం పెద్ద పెద్ద ఉద్యోగాలు చేసుకునే ఏ ఉద్యోగికి లేని ఇటువంటి నిబంధనలను చిరు ఉద్యోగులమైన మాపై రుద్దటం పిచ్చుకల మీద బ్రహ్మాస్త్రం మాదిరిగా ఉందని ఎంతో బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు , కాబట్టి ప్రభుత్వం జీవో నెంబర్ 5 ను సవరించి పట్టణాల్లో సొంత వార్డు కాకుండా, సచివాలయం టు సచివాలయం ట్రాన్స్ఫర్ కు అవకాశం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట పట్టణ 14 వార్డు సచివాలయంల ఉద్యోగులందరూ పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీకి నివాళులు.



**కైకలూరు జూన్ 23 (వార్తా ప్రభ)** జమ్మూ కాశ్మీర్లో 370 ఆర్టికల్ రద్దు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ కి నిజమైన నివాళులు,డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ పుణ్యతిథి సందర్భంగా కైకలూరు మండల అధ్యక్షుడు బోడావుల జగదీష్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా కిసాన్ మోర్చా ఏలూరు జిల్లా అధ్యక్షులు కీర్తి రామ్ ప్రసాద్ మాట్లాడుతూ ఖండిత భారతపు అఖండత్వం కోసం బలిదానం చేసిన మొట్టమొదటి దేశభక్తుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ. నేడు పుణ్యతిథి సందర్భంగా నివాళులు అర్పిస్తున్నాను.స్వతంత్ర భారత రాజకీయాకాశంలో సిద్ధాంత రహిత రాజకీయాలు, స్వార్థ , పదవీ వ్యామోహం వాదాల కారుమబ్బులు కమ్ముకున్న ఆ తొలిదినాలలో ఒకమెరుపు మెరిసి మాయమైంది.కళ్ళు మిరిమిట్లు గొలిపే ఆ మెరుపు వెలుగు క్షణ కాలమే కావచ్చు.కానీ గాఢాంధకార భవిష్యత్తులో మునిగివున్న భారత ప్రజానీకానికి ఆమాత్రం వెలుగు చాలు.'భారతీయ జన సంఘం' అనే వాస్తవమైన సైద్ధాంతిక రాజకీయ పథాన్ని కనుగొనడానికి స్వతంత్ర భారత రాజకీయాలకు ఒక నూతన దిశను,నూతన లక్ష్యాన్ని ప్రసాదించిన ఆ మెరుపే డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ..వారి జీవితంలో ప్రతిక్షణం,శరీరంలో ప్రతి కణం మాతృభూమి సేవకే సమర్పితం అయ్యాయి.ఆయన ప్రతి విషయంలోనూ జాతీయ దృష్టి కోణమే.మాతృభూమి సేవలో నిజమైన యోధుడిగా శ్యామాప్రసాద్ కాశ్మీర్ విలీనం కోసం సాగిన పోరాటంలో అగ్రభాగాన నిలిచి బలిదానం చేశారు.ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి బొల్లా శ్యామల రాజ్ గౌడ్, కైకలూరు నియోజకవర్గం బిజెపి అధికార ప్రతినిధి గరికపాటి రాంబాబు ,ఎస్కే బాషా, పెద్దింటి కళ్యాణి, కొల్లూరి జగన్మోహన్రావు, కునుకు బలరాం, మోదుగమూడి లక్ష్మయ్య, భలే చిరంజీవి తదితరులు పాల్గొన్నారు

## జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో కళ్ళజోడులు పంపిణి



**వత్సవాయి జూన్ 23 (వార్తప్రభ)** మండలం గోపినేనిపాలెం గ్రామంలో గత వారంలో జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహణలో భాగంగా సోమవారం ఫౌండేషన్ చైర్మన్ దశరథ జనార్దన్ చే 60 మందికి ఉచితంగా కళ్ళజోడు లను అందించడం జరిగినది. దశరథ జనార్దన్ మాట్లాడుతూ సర్వేంద్రియానయనం ప్రధానం అంటూ ఫౌండేషన్ ద్వారా జగ్గయ్యపేట నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో ఉచిత నేత్ర వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి కంటిలోపములు ఉన్న వారందరికీ అవసరమైన వారికి ఉచితముగా కళ్ళజోడులు అందజేస్తానని, శుక్లములు ఉన్నవారికి ఆపరేషన్లు చేయిస్తామని తెలియజేస్తూ, ఇప్పటివరకు జగ్గయ్యపేట నియోజకవర్గంలో 10 గ్రామాలలో ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి 2000 మందికి పైబడి కంటి పరీక్షలు చేయగా, వారిలో 760 మందికి కళ్ళజోడులు ఇవ్వడం జరిగిందని, ఆపరేషన్ల సంబంధించి కంటిలోపములుగుర్తించిన వారికి( 140 )నూట నలభై మందికి ఆపరేషన్లు చేయించడం జరిగిందని, మిగిలిన వారికి కూడా శంకర నేత్రాలయం విజయవాడ హాస్పిటల్ వారి వద్ద ఉచితంగా ఆపరేషన్లు చేయించడం జరుగుతుందని తెలియజేసినారు. ఈ అవకాశాన్ని కంటిలోపములు ఉన్న ప్రజలందరూ వారి గ్రామాల్లో ఏర్పాటు చేసే ఉచిత కంటి శిబిరాలను వినియోగించుకోవాలని తెలియజేసినారు. గోపినేనిపాలెంలో గత 7వ తేదీన కంటి . ఆపరేషన్ కు సంబంధించి 53 మందికి త్వరలో శంకర నేత్రాలయం విజయవాడ వద్ద శుక్లముల ఆపరేషన్లు చేయించడం జరుగుతుందని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో వత్సవాయి మండల పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, జగ్గయ్యపేట మండల పార్టీ అధ్యక్షులు ఫౌండేషన్ కోఆర్డినేటర్ కట్టా వెంకట నరసింహారావు ,పట్టణ పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు కామినేని కిషోర్, గుంజుపల్లి వీరబాబు, పొన్నం పెంటయ్య, అలస కాని నవీన్, నేలవెల్లి కోటేశ్వరరావు, గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కన్నబిడ్డలను కిరాతకంగా హత్య చేసిన రవిశంకర్ అరెస్ట్



**మైలవరం జూన్ 23 (వార్తాప్రభ ప్రతినిధి)** :భార్యపై అక్కసుతో తన కన్నబిడ్డలను కిరాతకంగా హత్య చేసి తప్పించుకు తిరుగుతున్న రవిశంకర్ ను పోలీసులు అరెస్ట్ చేసి సోమవారం ఉదయం మీడియా ముందు ప్రవేశ పెట్టారు.స్థానిక పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మైలవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ దాడి చంద్రశేఖర్ మాట్లాడుతూ 2025 జూన్ 12 వ తేదీ మధ్యాహ్నం 1 గంట సమయంలో తిరువూరు రోడ్డులో ప్రమీల అపార్ట్మెంట్ ఎదురుగా వాటర్ ట్యాంక్ పక్కన ఉన్న మల్లెల వేంకటేశ్వరరావు కు చెందిన రెండు గదులు గల రేకుల ఇంటి వద్ద పడమర వైపు ఉన్న గదిలో ఇద్దరు పిల్లలు వేములమడ లక్ష్మీ హిరణ్య(10), వేములమడ లీలా సాయి నృసింహ(8) చనిపోయి దుర్వాసన వస్తున్నారని ఆ పిల్లల తాతయ్య వేములమడ లక్ష్మీపతి మైలవరం ఎస్ ఐ సుధాకర్ కి సమాచారం ఇచ్చాడని, వెంటనే సదరు ప్రదేశానికి వెళ్ళి చూడగా గదిలో ఇద్దరు పిల్లలు చనిపోయి ఉన్నారని సిఐ తెలిపారు. మృతుల తాతయ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగిందన్నారు.జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మైలవరం సిఐ దాడి. చంద్ర శేఖర్, మైలవరం ఎస్సై కె.సుధాకర్, జి.కొండూరు ఎస్.ఐ సతీష్ కుమార్, మైలవరం ఎస్ ఐ-2 , రెడ్డిగూడెం ఎస్ఐ కలిసి నాలుగు బృందాలుగా ఏర్పడి ఇద్దరు చిన్నారుల హత్య కేసులో నిందితుడుగా ఉన్న తండ్రి రవి శంకర్(34) కోసం గాలింపు చర్యలు చేపట్టామన్నారు.దీనిలో భాగంగా ఎన్ డి ఆర్ ఎఫ్ వారిచే కృష్ణా నదిలో,ఇబ్రహీంపట్నం ఫెర్రీ దగ్గర, మైలవరం చుట్టు పక్కల చెరువులలో వెతికించడంతో పాటు రాష్ట్రంలోని అన్ని పోలీస్ స్టేషన్ లలో నమోదు కాబడిన అన్ ఐడెంటిఫైడ్ డెడ్ బాడీస్( తో సరిచూసుకొని, టెక్నికల్ ఎవిడెన్స్ సేకరించి ముద్దాయిని నిర్ధారించడం జరిగిందన్నారు.కుటుంబ కలహాలు, ఆర్థిక సమస్యలు, భార్యపై అనుమానంతోనే ఈ ఘాతుకానికి వడిగట్టాడని సిఐ వెల్లడించారు.ఈ నెల 22 వ తేదీ రాత్రి 8 గంటల సమయంలో మైలవరం పోలీస్ స్టేషన్ వద్ద ముద్దాయిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు.సోమవారం అనగా జూన్ 23 న ముద్దాయిని కోర్టులో హాజరు పరిచినట్లు సిఐ తెలియజేశారు.ముద్దాయి వేములమడ రవిశంకర్ ను అరెస్ట్ చేసి విచారించ గా చిన్ననాటినుంచి కుటుంబ సమస్యలు, అప్పులు తో బాధపడుతూ చెడు వ్యసనాల కు అలవాటు పడి జీవించాడని, వ్యసనాల వల్ల అప్పులు చేసి ఇంటినుంచి పారిపోయిన సందర్భాలు ఉన్నాయన్నారు.అనంతరం భీమవరంలో నివసిస్తూ చంద్రిక అనే మహిళను వివాహం చేసుకున్నాడని, వారికి ఇద్దరు పిల్లలు జన్మించినట్లు ముద్దాయి తెలిపాడన్నారు.ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో అతని భార్య కువైట్ వెళ్లి పని చేయడం ప్రారంభించింది.భార్య విదేశాల్లో ఉన్న సమయంలో పిల్లల్ని తానే పెంచాల్సి రావడంతో ఒత్తిడికి లోనయ్యాడని తెలిపాడు. అయితే, భార్యకు వివాహానికి ముందే మరియు తరువాత కూడా అక్రమ సంబంధాలు ఉన్నాయని అనుమానంతో తరచూ గొడవలు జరుగుతూ ఉండేవని పేర్కొన్నాడు. పిల్లలు తన కె పుట్టారా లేక ఇంకా ఎవరికైనా పుట్టారా ? అనే అనుమానం తో ఈ విషయాన్ని తన భార్యను ఎన్నిసార్లు అడిగినా సరైన సమాధానం చెప్పేది కాదని, తనపై భార్య నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కాకుండా, తనను తల్లి తండ్రుల నుంచి వేరుగా ఉంచే ప్రయత్నాలు చేస్తూ ఉండేదని తెలిపాడు. చివరకు భార్య బహ్రెయిన్ వెళ్ళిపోయిన తరువాత తానొక్కడిగా పిల్లలతో ఉండటం, వారు తనకు పుట్టారా లేదా అనే వారిపై అనుమానం, మానసిక వేదన మొదలైన కారణాలతో పిల్లలను చంపాలని నిర్ణయించుకున్నట్లు ముద్దాయి రవిశంకర్ చెప్పినట్లు సిఐ తెలిపారు.పక్కా ప్రాణాళికతో తాను పురుగుల మందు కొనుగోలు చేసి, 2025 జూన్ 7న రాత్రి వారికి కలిపి ఇవ్వాలని ప్రయత్నించగా, వారు తాగలేకపోయారని,జూన్ 8న ఉదయం మొదట తన కుమారుడికి చీరతో ఉరి వేసి చంపినట్లు, తరువాత కుమార్తెను దిండుతో నొక్కి చంపినట్లు తెలిపాడు. అందరినీ తప్పు దోవ పట్టించడం కోసం పక్కా ప్రణాళికాతో తానే సూసైడ్ నోట్లు రాసి వాటిని అందరికీ కనిపించేలా ఉంచాడని ఆ సూసైడ్ నోట్ లో "నీవు నన్ను పూర్తిగా వదిలేశావు, పిల్లలే నాకు ఉన్నదైన జీవితం, కానీ వారిని కూడా ఒంటరిగా విడిచి పెట్టలేకపోయాను. నీవు నీ కుటుంబాన్ని వదిలి నన్ను నమ్మి వచ్చావు, కానీ నేనేమీ చేయలేకపోయాను" అని వాపోయాడు.అతను తన పిల్లల భవిష్యత్తుపై భయంతో, తమను తాము ప్రపంచం నుంచి తొలగించుకోవడమే మంచి మార్గమని భావించినట్టు సూసైడ్ నోట్లలో పేర్కొన్నాడు. పైగా, తన కుమార్తెను -"ఒంటరిగా అమ్మాయి ఈ లోకంలో నిలబడలేకపోతుంది" అని తనతో పాటు ఆమెను కూడా తీసుకొని వెళ్లిపోతున్నట్లు గా పేర్కొన్నాడు."అనంతరం ఇంటికి తాళం వేసి మైలవరం నుంచి ఇబ్రహీంపట్నం ఫెర్రీ వద్దకు వెళ్ళి అక్కడ రాత్రి 09:30 గంటల వరకు ఉండి తన ఓనర్ కి ఫోన్ చేసి పిల్లలను చంపి తాను చచ్చి పోతున్నట్లుగా చెప్పి అక్కడినుంచి విశాఖపట్నం వెళ్లి అక్కడ హోటళ్ళలో పని చేసుకుంటూ, రైల్వే స్టేషన్లలో తలదాచుకుంటూ జీవించానని తెలిపాడు. తన భార్య మైలవరం వచ్చి పిల్లల ఖర్మ నిర్వర్తించి విదేశాలకు వెళ్ళిపోయిందని తెలుసుకుని, తిరిగి పరారయ్యే ప్రయత్నంలో ఉన్నాడని అతని తండ్రి సమాచారంతో ముద్దాయి రవి శంకర్ ను అదుపు లోకి తీసుకున్నామని సిఐ వెల్లడించారు.

## సుజనా చౌదరిని మర్యాదపూర్వకంగా కలిసిన దుర్గమ్మ గుడి మాజీ చైర్మన్ పైలా సోమినాయుడు, టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫతావుల్లాహ్



**విజయవాడ పశ్చిమ జూన్ 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి)ను దుర్గమ్మ గుడి మాజీ చైర్మన్ పైలా సోమినాయుడు, టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫతాఉల్లా మర్యాదపూర్వకంగా కలిశారు.మే నెలలో ప్రమాదవశాత్తు గాయపడిన సుజనా చౌదరి కొద్దిరోజుల విశ్రాంతి అనంతరం తిరిగి కోలుకున్నారు..ఆయనను హైదరాబాదులోని వారి నివాసంలో సోమవారం దుర్గమ్మ గుడి మాజీ చైర్మన్ పైలా సోమినాయుడు, టీడీపీ నేత ఫతాఉల్లా మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే సుజనా వారిని ఆప్యాయంగా పలకరించారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో పశ్చిమ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం పై కాసేపు చర్చించారు. దుర్గమ్మ తల్లి చల్లని దీవెనలతో కోలుకున్నానని త్వరలోనే ప్రజాసేవలో నిమగ్నమవుతానని ఎమ్మెల్యే సుజనా చౌదరి తెలపడంతో వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ పాఠశాలలకు యూనిఫాం సరఫరా



**ఇబ్రహీంపట్నం, జూన్ 23 (వార్తా ప్రభ ప్రతినిధి):** మండల పరిధిలోని 38 ప్రభుత్వ పాఠశాలలకు సోమవారం కొత్త రంగులతో యూనిఫాం సరఫరా చేశారు. కొండపల్లి జడ్పీ బాలికల హైస్కూల్ లోని పంపిణీ సెంటర్ నుంచి ఆయా పాఠశాలలకు యూనిఫాం పంపారు. వీటిని 4834 మంది విద్యార్థిని విద్యార్థులకు పంపిణీ చేయనున్నారు. ఇప్పటికే పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, బ్యాగ్ లు, బెల్టులు, షూస్ పంపిణీ చేశారు. రెండు రోజుల్లో యూనిఫాం పంపిణీ పూర్తికానుంది. కుట్టుకూలి నిమిత్తం ప్రభుత్వం రూ.70 లు విద్యార్థుల తల్లుల అకౌంట్ లో జమ చేయనుంది. యూనిఫాం సరఫరాను ఎంఈవోలు సిహెచ్.పుష్పలత, ఎం.వీరస్వామి, కార్యాలయ సిబ్బంది పర్యవేక్షించారు.

## ఘనంగా దేవినేని నెహ్రూ జయంతి వేడుకలు

**మహిళలకు చీరలు.. పురుషులకు టీ షర్టులు పంపిణీ**





**విజయవాడ పశ్చిమ, జూన్ 23 : (వార్తా ప్రభ ప్రతినిధి):** మాజీ మంత్రి దివంగత దేవినేని నెహ్రూ 71 వ జయంతి వేడుకలు అభిమానుల జే జే ల నినాదాలు మధ్య ఆదివారం సాయంత్రం చిట్టినగర్ లోని నగరాల కళ్యాణ మండపంలో పోతిన రాము యూత్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, వైసిపి నాయకులు దేవినేని అవినాష్, పోతిన మహేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకి ఎక్కడ సమస్య ఉంటే అక్కడే పరిష్కరించబడే విధంగా ఆయన ప్రజలకు చేసిన సేవలు మర్చిపోలేని విదంగా ప్రజలు హృదయాల్లో దేవినేని నెహ్రూది చెక్కుచెదరని స్థానం అని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నెహ్రూ అహర్నిశం కృషి చేశారని అన్నారు. సీనియర్ నాయకుడు అయితా కృష్ణ కిషోర్ సభాధ్యక్షతన జరిగిన ఈ వేడుకలు సందర్భంగా మహిళలకు చీరలను, పురుషులకు టీ షర్టు పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని నిర్వహించిన పోతిన రామును వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు షేక్ అసిఫ్ ,అయిత కృష్ణ కిషోర్, పొట్నూరి సునీల్, మరుపిళ్ళ ఎల్లాజీ, మరుపిళ్ళ సృజన, పలువురు కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.1

## చైర్మన్, వైస్ చైర్మన్ లకు టిడిపి ఎస్సీ సెల్ సత్కారం



**ఇబ్రహీంపట్న, జూన్ 23 (వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ గా చెన్నుబోయిన చిట్టిబాబు, వైస్ చైర్మన్ చుట్టుగుదురు శ్రీనివాస్ లను మైలవరం నియోజకవర్గం ఎస్సీ సెల్ టీడీపీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో చిట్టిబాబు, చుట్టుకుదురు శ్రీనివాస్ లను శాలువ కప్పి,పూలదండలు పుష్పగుచ్చం ఇచ్చి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ అభినందన కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు మెండెం జమలయ్య,కారుమంచి దుర్గారావు,మందా మురళీ,రెంటపల్లి శ్యామ్, దోప్పల బుజ్జిబాబు, నంబూరి శ్యామ్, రెంటపల్లి వెంకటేశ్వరరావు,కాకి నాగరాజు,కూరేటి చక్రవర్తి. దొబ్బల నాని,మెండెం నాగరాజు, బల్లి దేవిడ్ రాజ్. అమృతలూరి ఆనంద్ . పాకలపాటి అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తుమ్మలపల్లి పుట్టినరోజు వేడుకలు



**కంకిపాడు జూన్ 23 (వార్తా ప్రభ,ప్రతినిధి)**మండల కేంద్రమైన కంకిపాడులో రాష్ట్ర దస్తావేజు లేఖర్ల పరిరక్షణ సమితి సంఘం అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తుమ్మలపల్లి హరికృష్ణ, డాక్యుమెంట్ రైటర్ జిలాని పుట్టినరోజు సందర్భంగా ఆయన కార్యాలయం నందు కంకిపాడు మండలం డాక్యుమెంట్ రైటర్ సంగం ప్రతినిధులు శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దస్తావేజు లేఖర్ల సంఘం ప్రతినిధులు యలమంచిలి కిషోర్ బాబు, వేములపల్లి శ్రీనివాసరావు, ఆత్కూరి రఘురాం, రఫీ, మిల్టన్ , రవి, రోహిణి, రాజేష్, ప్రశాంత్, శివకృష్ణ, సుభాని, స్వప్న తదితరులు పాల్గొన్నారు.కంకిపాడు మండలం వివిధ గ్రామాల రెవెన్యూ సిబ్బంది టిడిపి సీనియర్ నాయకులు తుమ్మలపల్లి హరికృష్ణ పుట్టినరోజు సందర్భంగా, కంకిపాడు లోని విఆర్వో సంఘం కార్యాలయానికి ఆయన అందించిన సహకారానికి, కార్యాలయం నందు ఆయనను శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

# యువత పోరుకు మండల నాయకులు.



**ఆగిరిపల్లి,జూన్ 23(వార్త ప్రభ ):**ఏలూరు లో సోమవారం జరిగిన యువత పోరు కార్యక్రమం లో మండలం పార్టీ అధ్యక్షులు బెజవాడ రాంబాబు, ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు అభిమానులు యువత పోరు బాట నిర్వహించామని, ఆగిరిపల్లి మండలం నుండి పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సందర్భంగా ఆగిరిపల్లి మండల పార్టీ అధ్యక్షులు బెజవాడ రాంబాబు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీ పిలుపుమేరకు, మాజీ శాసనసభ్యులు మేకా వెంకట అప్పారావు ఆధ్వర్యంలో యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించామని, వైయస్సార్ అభిమానులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొనాలని, ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పల్లగాని నరసింహారావు, జడ్పిటిసి పిన్ని బోయిన వీరబాబు, మాజీ జెసిఎస్ కన్వీనర్ సందారు భాస్కర్ ప్రసాద్, సర్పంచులు లింగవరపు రమేష్, కందుల విక్రమ్,వేము రాజు ఎంపీటీసీ గుర్రం శ్రీనివాసరావు వాకా సత్యేశ్వరావు, గుండ్ల హనుమంతరావు, దాసరి రామారావు, కారుకొండ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళి



**ఆగిరిపల్లి, జూన్ 23,(వార్త ప్రభ)**ఆగిరిపల్లి మండల భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ సంగా రంగారావు అధ్యక్షతన జరిగిన,భారతదేశ ఐక్యత, సమగ్రతను కాపాడే దిశగా విశేషమైన కృషి చేసి, ప్రతి భారతీయుడికి ప్రేరణగా నిలిచిన భరతమాత ముద్దుబిడ్డ, రాజనీతిజ్ఞుడు, జనసంఘ్ స్థాపకులు డా. శ్యామాప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల బిజెపి అధ్యక్షుడు కొప్పల బాబురావు , మండల ప్రధాన కార్యదర్శి బట్టా సత్యనారాయణ , ఉపాధ్యక్షుడు రెడ్డి రామారావు ,చక్కిరాల రామకృష్ణ , కలపాల రాంబాబు , మండల మైనార్టీ మోర్చా షేక్ సలీం భాషా, సత్తినపల్లి రామయ్య , వరద అచ్యుతరావు (బాబు),మూడి భాగ్యరాజు , తదితరులు పాల్గొన్నారు.

# ఎన్.టి.ఆర్ సేవా రత్న జాతీయ పురస్కార గ్రహీత యలమంచిలికి అభినందనలు



**కంకిపాడు జూన్ 23 (వార్తా ప్రభ, ప్రతినిధి)**మండల కేంద్రమైన కంకిపాడు లో డాక్యుమెంట్ రైటర్ తుమ్మలపల్లి హరికృష్ణ కార్యాలయం నందు కంకిపాడు గ్రామానికి చెందిన రాష్ట్ర డాక్యుమెంట్ రైటర్స్ లీగల్ సెల్ అధ్యక్షుడు, టిడిపి నాయకులు, సోషల్ వర్కర్ యలమంచిలి కిషోర్ బాబుకి కంకిపాడు మండల డాక్యుమెంట్ రైటర్ అసోసియేషన్ సంఘం ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించారు. సామాజిక కార్యకర్త, సోషల్ వర్కర్ గా యలమంచిలి కిషోర్ బాబు చేసిన సేవలకు గాను ఎన్టీఆర్ సేవ రత్న సంఘం వారు గుర్తించి ఈనెల 22వ తేదీన హైదరాబాద్, బషీర్ బాగ్ నందు ప్రెస్ క్లబ్బు లో నిర్వహించిన కార్యక్రమంలో సంఖ్యాశాస్త్ర నిపుణులు దైవజ్ఞ శర్మ చేతుల మీదుగా ఎన్టీఆర్ సేవ స్వర్ణ నంది, ఎన్టీఆర్ నేషనల్ ఎక్సెలెన్స్ అవార్డు, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. డాక్యుమెంట్ రైటర్స్ సంఘం ప్రతినిధులు తుమ్మలపల్లి హరికృష్ణ, వేములపల్లి శ్రీనివాస్, ఆత్కూరి రఘురాం, రఫీ, మిల్టన్, రోహిణి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంకిపాడు దస్తావేజులేకర్ల సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కోడూరు గ్రామపంచాయితీ కార్యదర్శి సస్పెండ్

**అవనిగడ్డ: జూన్ 23(వార్తాప్రభ ప్రతినిధి)** సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస్ గౌడ్ ఫిర్యాదుతో పంచాయతీ నిధులు దుర్వినియోగం చేసిన పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ డీ.కె.బాలాజీ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని ఉద్యోగ వర్గాల్లో కలకలం రేపిన ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి కృష్ణాజిల్లా, కోడూరు గ్రామపంచాయతీలో కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్న బి. శేషగిరిరావు పైప్రజలనుండి అవినీతి ఆరోపణలు వెల్లువెత్తడంతోకోడూరు పంచాయతీల విస్తరణాధికారి ఆర్. నాగరేవతి శాఖాపరంగా విచారణ చేసి ది.13-02-2025న విచారణ నివేదికను కోడూరు గ్రామపంచాయతీ లో కార్యదర్శి బి. శేషగిరిరావు రూ.36,46,976/-లు ప్రజా ధనాన్ని దుర్వినియోగానికి పాల్పడినట్టు ధృవీకరిస్తూ మచిలీపట్నం డిఎల్.పి.ఓ. కు తన నివేదికను సమర్పించారు.ఈ అంశంపై చర్యలు లేకపోవడంతో 05-05-2025 న మచిలీపట్నం కలెక్టరేట్ పబ్లిక్ గ్రీవెన్స్'లో కృష్ణాజిల్లా కలెక్టర్ గారికి సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్ఫిర్యాదు చేశారు. కోడూరు గ్రామపంచాయితీ కార్యదర్శి హోదాలో శేషగిరిరావు రూ. 36,46,976/-లు నిధులు దుర్వినియోగం జరిగినట్టు తెలియజేస్తూ చర్యలు తీసుకోవాలని ఆయన ఫిర్యాదు చేయటం జరిగింది.ఈ విషయమై పరిశీలన చేసిన కృష్ణా జిల్లా కలెక్టర్ డీ.కె.బాలాజీ తాజాగా పంచాయతీ కార్యదర్శి బి. శేషగిరిరావు పై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటూ సస్పెండ్ చేస్తున్నట్టు ఉత్తర్వులు జారీ చేశారు.సర్కారు సొమ్ము జీతంగా తీసుకుంటూ సేవకునిగా సేవలందించాల్సిన కొందరు అధికారులు అక్రమాలకు పాల్పడుతుంటే సహా. చట్టం తో ప్రశ్నించి - పోరాడి ప్రజా సంపదను పరిరక్షించే పని చేస్తున్న సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస్ గౌడ్ ను పలువురు అభినందిస్తున్నారు.

# ముందస్తు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం

## 141 డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్



**మల్కాజిగిరి జూన్ 23 (వార్తాప్రభ ప్రతినిధి)** :సోమవారము మల్కాజి గిరి 141 గౌతంనగర్ డివిజన్లో రాజా శ్రీనివాస నగర్ కాలనీ యందు వర్షాకాల ముందస్తు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో 141 డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత యాదవ్ పాల్గొని పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. జ్యోతి నగర్ నుండి వచ్చు మొరుగునీటి కాలువ పరివాహక ప్రాంతంను వెంట చెత్తాచెదారం మట్టి కుప్పలు ఇసుకమేటలు ప్లాస్టిక్ తదితరులు పెద్దనాలయందు వెళ్లకుండా ముందస్తుగానే ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించి తొలగించుట జరిగినది అందుకు డివిజన్ ప్రజలు రోడ్లపైన మురుగునీటి కాలువలలో పెద్దనాళాలు ప్లాస్టిక్ సంబంధించిన చెత్తాచెదారము వేయొద్దని ఇంటిలోని చెత్తను స్వచ్ఛ ఆటో టిప్పర్ కు మాత్రమే ఇవ్వాలని కోరినారు విచ్చలవిడిగా బహిరంగ ప్రదేశాలు రోడ్లపైన చెత్త వేసినచో అవి వర్షానికి నాలా లోకి వెళుతాయని పైనుండి వచ్చే వరదకు కింది ప్రాంతాలు మొత్తము జలమయం అవుతాయని ప్రజలు ఇబ్బందులు పడతారని దయచేసి వార్డు ప్రజలను కోరుకునేది ప్రతి ఇంటిలోని చెత్తను స్వచ్ఛ ఆటో టిప్పర్ కు మాత్రమే ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేసినారు కార్యక్రమంలో ప్రధాన రహదారి బవార్చి హోటల్ నుండి పవన్ మోటార్స్ తదితర ప్రాంతాలలో కార్యక్రమాలు చేపట్టి నారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా పారిశుధ్యం మెరుగుపడుతుందని అందుకు కమిషనర్ జిహెచ్ఎంసి ఆర్ వి కర్ణన్ డిప్యూటీ కమిషనర్ జి రాజు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసినారు మరియు ఇటువంటి కార్యక్రమాలు ఇంకా కొన్ని రోజులు కొనసాగిస్తే వార్డ్ సంపూర్ణతో పారిశుధ్యం తో ఉంటుందని భయంకరమైన అంటువ్యాధులు ప్రభలవని పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయని అందుకు ఏ కార్యక్రమం ఇంకా కొనసాగించాలని వారిని కోరినాను.

కార్యక్రమంలో శ్రీమతి మేకల సునీత యాదవ్ కార్పొరేటర్ 141 మరియు మేకల రాము యాదవ్ టిఆర్ఎస్ నాయకులు , చింత శ్రీనివాస్ శానిటరీ సూపర్వైజర్ జి నర్సింగ్ రావు అలీ నవాజ్ చిట్టిబాబు ప్రభాకర్ స్వప్న భాగ్యరేఖ టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఐటీలో మెరిసిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు







**చేజర్ల జూన్ 23 (వార్తాప్రభ)** చేజర్ల జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ఎస్కే యాస్మిన్ జి పుష్ప ట్రిబుల్ ఐటీ ఆర్కే వ్యాలీ ఇడుపులపాయ నందు సీట్లు సాధించడం జరిగినది.మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాల నుండి ఇడుపులపాయలో మాముడూరు టి చందనలక్ష్మీ నూజివీడులో వేలూరు సాత్విక ఆర్కే వ్యాలీలో పిడికిటి వెంకట కావ్య ఒంగోలులో చీకటి చిన్ని ప్రియా ట్రిబుల్ ఐటీలో సీట్లు సాధించడంతో చిన్నారులకు ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాఠశాల బోధన మరియు బోధనేతర సిబ్బంది ఆ విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# వినియోగదారుల మన్నలను పొందాలి : ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి

## భవాని నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన సనా డిజైనర్ బోటిక్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మల్కాజ్ గిరి : జూన్ 23 (వార్తాప్రభ ప్రతినిధి)** వినియోగదారుల మన్నలను పొందినప్పుడే వ్యాపారంలో అభివృద్ధి సాధ్యమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి అన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలోని భవాని నగర్ రాధిక సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన సన డిజైనర్ బోటిక్ షాపును ఆయన ముఖ్యఅతిథిగా హాజరై షాపు నిర్వాహకులు రజియా, షేక్ హుస్సేన్ దంపతులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యాపారంలో ప్రజల మన్నలను పొందినప్పుడే అభివృద్ధి సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు షాపు నిర్వాహకులు ఖాసీం అబ్దుల్ కలాం, మహమ్మద్ అక్బర్, ఖమ్మం టౌన్ 60వ డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షుడు పింటూ సాహెబ్ తదితరులు ఉన్నారు.

# శ్రీ నాగ లింగేశ్వర స్వామి దేవస్థానం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ,



**కీసర, నాగారం, జూన్ 23:(వార్తా ప్రభ)** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ నాగలింగేశ్వర స్వామి దేవస్థానం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నాగారం జడ్.పి.హెచ్.ఎస్ ప్రభుత్వ పాఠశాలలో నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగారం మాజీ చైర్మన్ చంద్ర రెడ్డి, మరియు మాజీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, ట్రస్టు మెంబర్లు బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో మురికి కాలువ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ నిరాహార దీక్ష,

## నిరాహార దీక్షకు మద్దతు తెలిపిన నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి,



**కీసర, నాగారం, జూన్ 23:(వార్తా ప్రభ)** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 22 కాలనీల ప్రజలు టీమ్ జేఏసీ ఆధ్వర్యంలో మురికి కాల్వ నిర్మాణానికి వ్యతిరేకంగా ఒకరోజు నిరాహార దీక్ష చేపట్టారు. కాలనీల జన జీవనానికి తీవ్ర ఇబ్బందులు కలిగించేలా ఉన్న ఈ ప్రాజెక్ట్ను తక్షణమే ఆపాలని వారు డిమాండ్ చేశారు.ఈ దీక్షకు సంఘీభావంగా వివిధ రాజకీయ పార్టీలు పాల్గొనగా, నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి విచ్చేసి తమ మద్దతును తెలిపారు. దీక్షలో ఆయన మాట్లాడుతూ, "ఇది ప్రజల న్యాయమైన డిమాండ్" అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది కదా పనులు ఎలా జరుగుతున్నాయని ఈ సందర్భంగా విలేకరి ప్రశ్నించగా, ముప్పు శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ, "వాస్తవమే, తక్షణమే ఈ పనులు ఆపిస్తాము, అధికారులతో సర్వే చేయించి, మెయిన్ రోడ్డు గుండా మురికి కాల్వ నిర్మాణం చేస్తాం," అని 22 కాలనీల ప్రజలకు జేఏసీ తరఫున హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం ప్రజా ఐక్యతను ప్రతిబింబించే సందర్భంగా నిలిచింది. ప్రజల న్యాయమైన హక్కుల కోసం టీమ్ జేఏసీ నిరంతరం పోరాటం చేస్తూ ఉంటుందని అన్నారు.

# అక్రమంగా నడుస్తున్న నీటి బోర్ల పై చర్యలు తీసుకోండి

## గ్రామస్తుల వినతి



**శేరిలింగంపల్లి,జూన్ 23 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి మండల మియాపూర్ పరిధిలోనీ మక్త మహబూబ్ పేట్ లో అక్రమంగా నడుస్తున్న నీటి బోర్ల పై చర్యలు తీసుకోవాలనీ గ్రామస్తులు శేరిలింగంపల్లి ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేశారు.మక్తా గ్రామంలో కొంతమంది పెత్త%శీ% దారులు అక్రమంగా బోర్లు వేసి ట్యాంకర్ల ద్వారా నీటిని అమ్ముకుంటున్నారనీ,ట్యాంకర్ల ద్దార నీళ్లు అమ్మడం ద్వారా గ్రామంలోనీ ఇండ్లల్లో ఉన్న బోర్లు ఎండి పొయి నీటికి చాలా ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు.గ్రామంలో గతంలో కొందరు అక్రమంగా వేల ఫీట్ల లోతులో బోర్లు వేసి నీటి వ్యాపారం చేయడం వల్ల,తమ ఇండ్లలో బోర్లు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.సత్యనారాయణ ఎన్ క్లేవ్ లో ఓ ఇంటి గేటు ముందు బోరు వేసి,ఇంటి వెనుకవైపు సంపు కట్టి దాంట్లో నీటిని నింపి అక్కడి నుండి ట్యాంకర్ల ద్వారా నీటి వ్యాపారం చేస్తున్నారని పేర్కొన్నారు.గ్రామం లో కూడా ఓ వ్యక్తి ఇలా చేయడం వల్ల కూడా తమ ఇండ్లలో బోర్లు ఎండి పోయి తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు.అక్రమ నీటి వ్యాపారం చేయడం వలన గ్రామ ప్రజలకు నీటి కష్టాలకు గురిఅవుతున్నారు.కొత్తరా నీటి ట్యాంకరులను నిలిపివేసి వారి బోర్లను తీయించగలరనీ కోరారు. ట్యాంకర్లను నిలిపి వేసి,తమ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మక్తా లో తక్షణంమే అక్రమ నీటి వ్యాపారుల పై కఠిన చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని కోరారు.ఈ విషయం పై గతం లో ఎన్ని సార్లు పిర్యాదులు చేసిన అధికారులు పట్టించుకోలేరని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పుడు కూడా చర్యలు తీసుకోకపోతే ఉన్నతాదికారుల దృష్టికి తీసుకు పోయి,స్థానిక అధికారుల పై పిర్యాదు చేస్తామని అన్నారు.లేని యెడల ఎమ్మార్వో కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని గ్రామస్తులు హెచ్చరించారు.

# వైసిపి యువత పోరు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డిఎన్ఆర్.





**కైకలూరు జూన్ 23 (వార్తా ప్రభ)** వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు,కార్యకర్తలు,నాయకుల నిరసనలతో కొనసాగిన "యువత పోరు" కార్యక్రమం.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు,ఏలూరు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, కైకలూరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం ఏలూరు ఫైర్ స్టేషన్ కూడలి వద్ద నుండి ఏలూరు కలెక్టరేట్ వరకు యువత పోరు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు జక్కంపూడి రాజా , రాష్ట్ర యువజన విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి , ఏలూరు పార్లమెంట్ సమన్వయకర్త కారుమూరి సునీల్ కుమార్ యాదవ్,ఏలూరు నియోజకవర్గ ఇంచార్జ్ మామిళ్ళపల్లి జయప్రకాష్, ఉంగుటూరు నియోజకవర్గం ఇంచార్జ్ పుప్పాల వాసు బాబు, పోలవరం నియోజకవర్గం ఇంచార్జ్ తెల్లం బాలరాజు, చింతలపూడి నియోజకవర్గ ఇంచార్జ్ కంభం విజయరాజు పాల్గొన్నారు.ముందుగా ఏలూరు ఫైర్ స్టేషన్ కూడలిలోని వై.యస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి,అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి కలెక్టరేట్ వద్దకు చేరుకొని గౌరవ కలెక్టర్ కి మెమొరాండం అందించారు.

# ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన... బ్లాక్ మహిళా అధ్యక్షురాలు మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేతా రాజు ముదిరాజ్,



**దమ్మాయిగూడ, జూన్ 23:(వార్తా ప్రభ)** దమ్మాయి గూడ మున్సిపల్ రాజీవ్ గృహకల్ప కాలనీ ఈగ శ్వేతా రాజు ముదిరాజ్ బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. స్కూల్లోని పిల్లలకు సరైన వసతులు ఉన్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ మున్సిపల్ అధ్యక్షులు ముప్ప రామారావు ముఖ్య అతిథిగా విచ్చేసి స్కూల్లో ఉన్న కొన్ని సమస్యలను పరిష్కరిస్తామని స్కూల్ ప్రధానోపాధ్యాయుల కి హామీ ఇవ్వడం జరిగింది. స్కూల్లో బీరువా మరియు పిల్లలకి వంట చేయడానికి డబల్ స్టవ్ ఇప్పిస్తానని ముప్ప రామారావు స్కూల్ యాజమాన్యానికి మాట ఇవ్వడం జరిగింది. రాజీవ్ గృహకల్ప కాలనీ ప్రజల తరఫున దమ్మాయిగూడ మున్సిపల్ అధ్యక్షులు ముప్ప రామారావు కి కృతజ్ఞతలు తెలిపారు.

# వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన వారి ఆధ్వర్యంలో విజయవంతమైన డాన్ టు డస్క్ సేవా కార్యక్రమాలు !






**పెడన,జూన్ 23 (వార్తాప్రభ) :** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ పిలుపు మేరకు కేసిజీఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన అధ్యక్షురాలు వి ఎన్ కేసీజీఎఫ్ కొమ్మూరి విజయదుర్గ ఆధ్వర్యంలో నిర్వహించిన డాన్ టు డస్క్ సేవా కార్యక్రమాలను అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్స్) వ్యవస్థాపకులు గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత కొల్లూరి సత్యనారాయణ (చిన్న) ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ డైమండ్ కేసీజీఎఫ్ కజ్జాయం విజయలక్ష్మి విచ్చేశారు. ఈ సందర్భంగా డా. కొల్లూరి మాట్లాడుతూ పెడనలో వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన ప్రారంభం రోజే కేసిజీఎఫ్ గా అప్ గ్రేడ్ అయి కృష్ణాజిల్లాలో రికార్డు సృష్టించి అతి తక్కువ కాలంలో సేవా రంగంలో కళా రంగంలో ఆధ్యాత్మిక రంగంలో అనేక కార్యక్రమాలు చేస్తూ దూసుకుపోతున్నారని వి ఎన్ కొమ్మూరి విజయదుర్గను ప్రశంసించారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ కజ్జాయం విజయలక్ష్మి మాట్లాడుతూ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారు సూచించిన డాన్ టు డస్క్ సేవా కార్యక్రమాలన్నీ నిర్వహించి విజయవంతం చేసిన వి ఎన్ కొమ్మూరి విజయదుర్గను దుశ్శాలువ తో సత్కరించి అభినందించారు. డాన్ టు డస్క్ సేవా కార్యక్రమంలో భాగంగా భాగంగా కొంకేపూడికి చెందిన ఆదర్శ రైతు కాగిత వీరయ్య ను వస్త్ర కిరీటం దుశ్శాలువతో ఘనంగా సత్కరించి పారా కొడవలి తో పాటు నూతన వస్త్రాలు అందజేశారు. బస్టాండు సెంటర్లో చెప్పులు కుట్టే వారికి నీడ కోసం గొడుగు ని అందజేశారు. స్థానిక ఎం పీ పీ (బంగ్లా) స్కూల్ లో బాల బాలికలు100 మందికి నోట్ బుక్స్ అందజేశారు. గుడివాడ రోడ్డులో పి హెచ్ సి దగ్గర నివసించే పేద కుటుంబాలకు వాటర్ ట్యాంక్ అందజేశారు. స్థానిక వాసవి క్షేత్రంలోని గోశాలకు గోవులకు ఉపయోగపడే గరిక స్తంభాన్ని అందజేశారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారు వికలాంగులకు ఉచితంగా కిట్ ఇచ్చే కార్యక్రమానికి 1500 రూపాయలు వాసవి గ్లోబల్ కు 10 సభ్యత్వాలు 3 కేసీజీఎఫ్ లు మూడు ఐకాన్ రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాయని ప్రధాన ఇంటర్నేషనల్ వి ఎన్ జవాజి మాధవి తెలియజేశారు. ఈ సందర్భంగా కేసిజీఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన అధ్యక్షురాలు వి ఎన్ కేసీజీఎఫ్ కొమ్మూరి విజయదుర్గ మాట్లాడుతూ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన సంస్థ ప్రారంభం నుంచి మేము చేపట్టిన ప్రతి కార్యక్రమానికి తమ అమూల్యమైన సహాయ సహకారాలు అందిస్తున్న ఆప్స్ వ్యవస్థాపకులు డా. కొల్లూరి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా వాసవి క్లబ్ గెస్ట్ ఆఫ్ హానర్ ఐపిసి శ్రీకాకుళపు రేణుక రాణి రీజియన్ చైర్మన్ వేముల శిరీష రీజియన్ సెక్రెటరీ అన్నం అశోక్ కేసిజీఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన వి ఎన్ కేసీజీఎఫ్ కొమ్మూరి చంద్రశేఖర్ గౌరవ సలహాదారులు కొల్లూరి మంజులత మామిడి సావిత్రి కొల్లూరి పద్మ తమ్మన సుశీల కొల్లూరి అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడలో టిడిపి జెండా తప్ప మరో జెండా ఎగరనివ్వను

- ఎమ్మెల్యేగా వెనిగండ్ల రాము ప్రమాణస్వీకారం చేసి ఏడాది పూర్తి కావడంతో టిడిపి శ్రేణుల సంబరాలు..

పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి.. వృద్ధులకు చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే..





**గుడివాడ,జూన్ 23 (వార్తాప్రభ) :** గుడివాడ నియోజకవర్గంలో ఎన్ని దశాబ్దాలు గడిచిన టిడిపి జెండాను తప్ప మరో జెండాను ఎగరనివ్వనని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ఎమ్మెల్యేగా వెనిగండ్ల రాము ప్రమాణ స్వీకారం చేసి ఏడాది పూర్తి కావడంతో టిడిపి కార్యాలయం ప్రజా వేదికలో టిడిపి శ్రేణులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ కట్ ఎమ్మెల్యే రాము పార్టీ నాయకులు, కార్యకర్తలకు తినిపించారు. అనంతరం వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ అసెంబ్లీ నిబంధనల కారణంగా వెనిగండ్ల రాము అనే నేను అని ప్రమాణ స్వీకారం చేశానని.. నా మనసులో మేము అని ప్రమాణ స్వీకారం చేయాలని అనుకున్నట్లు ఆయన చెప్పారు. నా అనే భావన నాలో ఎప్పుడూ ఉండదని, అందరం కలిస్తేనే గుడివాడలో అపూర్వ విజయం సాధ్యమైందని పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా ఏడాది నా ప్రయాణంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నానని... కొందరు పనిగట్టుకుని చేసే సొల్లు వాగుల్లను నేను పట్టించుకోనని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో కష్టపడే పని చేసే ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని, మనందరి మధ్య అపోహలు సృష్టించేందుకు కొందరు కుట్రలు పన్నుతున్నారని వారి కుతంత్రాలను అందరం ఐక్యంగా ఉంటూ తిప్పి కొడదామని కూటమి శ్రేణులకు రాము పిలుపునిచ్చారు. నేను ఏడాది కాలంలో తిరిగిన రోజుల్లో కనీసం 10% కూడా 20 ఇయర్స్ ఇండస్ట్రీ తన రాజకీయ జీవితంలో తిరిగి ఉండదని ఎమ్మెల్యే రాము ఎద్దేవా చేశారు. గుడివాడ అభివృద్ధికి అందరం కలిసి పనిచేద్దామని, కూటమి ప్రభుత్వం కలకాలం వర్ధిల్లాలని ఎమ్మె ల్యే వెనిగండ్ల రాము పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీ ఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, చేకూరు జగన్మోహన్రావు, మార్కెట్ యార్డ్ చైర్మన్లు పొట్లూరు రవి, చాట్రగడ్డ రవికుమార్, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళీ, నందివాడ మండల అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, ఏపీ ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గోకవరపు సునీల్, నియోజకవర్గ పరిధిలోని పలువురు టిడిపి నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉదయాస్తమాన సేవలు - 2025 (డాన్ 2 డస్క్)..



**గుడివాడ,జూన్ 23 (వార్తాప్రభ) :** గుడివాడ –గీతా భవన్ రోడ్డు లోని గాంధీ మున్సిపల్ హై స్కూల్ నందు వాసవి క్లబ్ వనితా విదర్భపురి గుడివాడ వారి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వివిఎన్ విద్యా సంకల్ప కెసిజీఎఫ్ మడిపల్లి భాస్కరం, గెస్ట్ ఆఫ్ హానర్ గా వివిఎన్ శ్రేయోభిలాషి కెసిజీఎఫ్ కంచర్ల పద్మావతి మరియు ఆర్ సి వివిఎన్ కెసిజీఎఫ్ కందుల సురేష్, ఆర్ఎస్ వివిఎన్ కెజిసిఎఫ్ రవ్వ పిచ్చయ్య, జెడ్ సివిఎన్ క్రౌన్ కెసిజీఎఫ్ చీదేళ్ళలక్ష్మీ మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. 1.మధుమేహ నిర్ధారణ వైద్యశిబిరం, 2. ఆశ వర్కర్ నైపిడ్ కిట్ ఇచ్చాము. 3. 3 కెసిజీఎఫ్ 3 ఐకాన్ రిజిస్ట్రేషన్ విసి యూనివర్స్ క్లబ్కు 10 మంది కొత్త సభ్యులు.. 4. షూ మేకర్కు గొడుగు ఇవ్వబడింది. 5. మాజీ జవాన్కు సన్మానం 6. గాంధీ మున్సిపల్ హై స్కూల్ ఓల్డ్ టౌన్ గుడివాడ నందు 1000 లీటర్ల నీటి ట్యాంక్ మరియు 10 కూలింగ్ వాటర్ క్యాన్సె ఇచ్చాము. 7. గవర్నమెంట్ స్కూల్లో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేశాము. పై అన్ని కార్యక్రమాల్లో వాసవి క్లబ్ వనిత విదర్భపురి గుడివాడ అధ్యక్షురాలు వివిఎన్ 3 కెసిజీఎఫ్ చలువాది లక్ష్మీ సురేఖ, సెక్రెటరీ వివిఎన్ కెసిజీఎఫ్ బొండా నాగవల్లి, ట్రెజరర్ వివిఎన్ కెసిజీఎఫ్ గోకవరపు రోహిణి మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# తెలుగు మహిళా వాకర్స్ క్లబ్ గుడివాడ అధ్యక్షురాలుగా యార్లగడ్డ..



**గుడివాడ,జూన్ 23 (వార్తాప్రభ) :** స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ప్రాంగణం లో తారకరామా వాకర్స్ క్లబ్ గుడివాడ అధ్యక్షులు మెరుగుమాల బ్రహ్మయ్య ఆధ్వర్యంలో నూతనముగా ప్రారంభించబడిన తెలుగు మహిళా వాకర్స్ క్లబ్ గుడివాడ కార్యవర్గ ప్రమాణస్వీకారం ఘనంగా వాకర్ ఇంటర్నేషనల్ 204 జిల్లా గవర్నర్ సనక సుబ్బారావు, యార్లగడ్డ సుధారాణిని అధ్యక్షురాలుగా పిల్లి సునీతని కార్యదర్శిగా వీరమాచినేని శైలజని కోశాధికారిగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎన్టీఆర్ స్టేడియం జాయింట్ సెక్రెటరీ కిలారపు రంగ ప్రసాద్ మాట్లాడుతూ మహిళా వాకర్స్ క్లబ్ వారికి అవసరమైన అన్ని అవకాశాలను ఏర్పాటు చేస్తామని సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చిన్నం గంగాధరరావు, జోన్ చైర్మన్ సయ్యద్ మహబూబ్ అలీ, దర్శి వెంకట సత్యనారాయణ, తమ్మినేని రామ మోహన్ రావు, కేదారి రాఘవయ్య, పుట్టి సతీష్ కుమార్, పి సూరిబాబు, చలువాది వెంకట మోహన్ రావు, బచ్చు రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా లక్ష్మీ బసవేశ్వరరావు ఆనందాల జోన్ సోషల్









**గుడివాడ,జూన్ 23 (వార్తాప్రభ) :** శుక్రవారం శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థాన వాసవి ఫంక్షన్ హాల్ నందు జోన్ సోషల్ కార్యక్రమం అంగరంగ వైభవంగా సభాధ్యక్షురాలు చీదేళ్ల లక్ష్మీ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మునగాల వెంకటరమణ కుమార్, విశిష్ట అతిథిగా తాతా రజనీకుమారి, గౌరవ అతిథిగా అన్నం సాయి సునీత (జిల్లా గవర్నర్), ఆత్మీయ అతిథులుగా సముద్రాల సూర్య ప్రకాష్, మాజేటి హరిప్రసాద్, నూకల లక్ష్మీ శివ జ్యోతి, శేగు బబిత, కటకం శ్రీ మహాలక్ష్మి, జిల్లా సుధారాణి, రవ్వ గిరిజాదేవి లు హాజరయ్యారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథికి జిల్లా జాయింట్ సెక్రెటరీ గాదే మోహన్ బాబు నేషనల్ ఫ్లాగ్ అందజేశారు. సభాధ్యక్షురాలుకి వాసవి మాత పతాకాన్ని తాతాపద్మలత అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ వనిత విదర్భపురి 'వాసవి క్లబ్ గుడివాడ ' వాసవి క్లబ్ కపుల్స్ గుడివాడ ' వాసవి క్లబ్ గ్రేటర్ బేతవోలు ' వాసవి క్లబ్ గుడ్లవల్లేరు ఈ క్లబ్స్ బ్యానర్ ప్రజెంటేషన్ నిర్వహించారు అనంతరం వారికి అవార్డులు అందజేశారు. అలాగే క్యాష్ హౌసీ 'శారీ హౌసి' సిల్వర్ హౌసి 'గేమ్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీహరిపురం రామాలయానికి 250 గ్రాముల వెండి అష్టలక్ష్మి కలిశాన్ని గుడికి బహుకరించారు. కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించిన చీదేళ్ల లక్ష్మీని ఆహ్వానితులు ప్రత్యేకంగా అభినందించారు.

# ఘనంగా డా॥ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి



**గుడివాడ,జూన్ 23 (వార్తాప్రభ) :** జనసంఘ్ పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన గుడివాడ పట్టణ బిజెపి నాయకులు మరియు కార్యకర్తలు.. స్థానిక సత్యనారాయణపురం బిజెపి పార్టీ ఆఫీసులో సోమవారం భారతీయ జనతా పార్టీ సిద్ధాంతకర్త డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ 72వ వర్ధంతి సందర్భంగా బిజెపి గుడివాడ అధ్యక్షుడు మాచర్ల రామకృష్ణ (ఆర్కె) ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన మచిలీపట్నం పార్లమెంట్ కన్వీనర్ సూరే గాంధీ, పట్టణ మహిళ అధ్యక్షురాల బోనం గోపిక, శాలిని, సత్య, రాజు, సుబ్రహ్మణ్యం, చరణ్, లంకా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి గ్రామ పార్టీ అధ్యక్ష కార్యదర్శుల నియామకం

**పెడన,జూన్ 23 (వార్తాప్రభ) :** మండలంలోని పలు గ్రామాలకు టిడిపి అధ్యక్ష కార్యదర్శులను సోమవారం నియమించారు. సంస్థాగత ఎన్నికల నియోజకవర్గ పరిశీలకుడు గోపు సత్యనారాయణ సమక్షంలో ఈ నియామకాలను పార్టీ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శలపాటి ప్రసాద్ శీరం ప్రసాదులు ప్రకటించారు. అచ్చయ్య వారి పాలెం గ్రామ టీడీపీ అధ్యక్షునిగా మట్టా వెంకటేశ్వరరావు (జింజేరు గౌడపాలెం ) కార్యదర్శిగా కట్టా మధుసూదన్ రావు జింజేరు గ్రామ అధ్యక్షునిగా అంబటి గణేష్ కార్యదర్శిగా మోతుకూరి వెంకటేశ్వరరావు నందమూరు పరసా నాగరాజు కట్టా కళ్యాణ చక్రవర్తి మడక గ్రామ అధ్యక్షునిగా పామర్తి నాగరాజు కార్యదర్శి గా జోగి సుబ్బారావు బల్లిపర్రు గ్రామ అధ్యక్షునిగా జోగి రమేష్ కార్యదర్శిగా బెజవాడ నాగ భాస్కరరావు కొంకేపూడి గ్రామ అధ్యక్షునిగా పామర్తి స్వామికార్యదర్శి గా మోదుగుమూడి హరి నారాయణ నడుపూరు గ్రామ అధ్యక్షునిగా కన్నెపోటి సాయి కిరణ్ కార్యదర్శిగా పరసా హరీష్ కూడూరు గ్రామ అధ్యక్షునిగా సొంటి రాము కార్యదర్శిగా కాగిత రవి కిరణ్ కొప్పల్లి గ్రామ అధ్యక్షునిగా కాగిత వాసు కార్యదర్శిగా కొండేటి వెంకట ప్రసాద్ ఉరివి గ్రామ అధ్యక్షునిగా గంధం గోపాలకృష్ణ కార్యదర్శిగా వేములపల్లి సురేష్ బాబు కొంగంచర్ల గ్రామ అధ్యక్షునిగా పుట్టి శ్రీనివాసరావు కార్యదర్శిగా గొర్ల వెంకటేశ్వరరావు కమలాపురం గ్రామ అధ్యక్షునిగా గాజుల భార్గవ నాగసాయి కార్యదర్శిగా గుడిసేవ నవీన్ చేవేంద్ర గ్రామ



అధ్యక్షునిగా అంకెమ్ పైడేశ్వరరావు కార్యదర్శిగా పుట్టి వీర రాజు పుల్లపాడు గ్రామ అధ్యక్షునిగా పడమట గంటయ్య కార్యదర్శిగా చిల్లిమంతా హరిబాబు ఎస్వీ పల్లి గ్రామ అధ్యక్షునిగా బొల్లా నాగేశ్వరరావు కార్యదర్శిగా మురాల శివ పెనుమల్లి గ్రామ అధ్యక్షునిగా అంకెం వీర వెంకటేశ్వరరావు కార్యదర్శిగా కాట్రగడ్డ నాగరాజు నేలకొండపల్లి గ్రామ అధ్యక్షునిగా సమ్మెట శివరాం ప్రసాద్ కార్యదర్శిగా మురాల పాండురంగారావు చోడవరం గ్రామ అధ్యక్షునిగా నారగాని రాఘవులు కార్యదర్శిగా శివకుమార్ లంకల కలవగుంట గ్రామ టీడీపీ అధ్యక్షునిగా కట్టా సూర్యచంద్రరావు ఓసూరి ముసలయ్య లను ప్రకటించారు.

# సుప్రజా ప్రవీణ్ కి "భేరి" జన్మదిన శుభాకాంక్షలు



**హైదరాబాద్,జూన్ 23 (వార్తాప్రభ) :** సుప్రజా ప్రవీణ్ జన్మదిన ఫంక్షన్ లో పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఐక్య వేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మరియు బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు వారికి సాయన్న ముది రాజ్ ను పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రవీణ్ కుమార్ జన్మదిన ఉత్సవ వేడుక చందానగర్ లోని క్రిస్టల్ గార్డెన్ లో గొప్పగా ఘనంగా జరుపు కున్నారు. క్రిస్టల్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఈ జన్మదిన వేడుకల్లో శేరిలింగంపల్లి నియోజక వర్గ ప్రజలు హైదరాబాద్ ప్రజలు మిత్రులు అనేకమంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా "భేరి" మాట్లాడుతూ ఆయురారోగ్యాలతో నూరేళ్లు చల్లగా బ్రతకాలని సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని భగవంతుని కోరుకోరడం జరిగింది. బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ జన్మదిన వేడుకల్లో పాల్గొని ప్రవీణ్ కి దీవిస్తూ నూరేళ్లు చల్లగా బ్రతికి సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని భగవంతుని ప్రార్థిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బేరి రామచంద్ర యాదవ్ ఆర్కే సాయన్నతో పాటు బి కృష్ణ అడ్వకేట్ రమేష్ యాదవ్ నరసింహ ముదిరాజ్ నర్సింగ్ ముదిరాజ్ సంగారెడ్డి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో కళాకారుల సంక్షేమానికి పెద్ద పీట..

## -ఏ.పి. నాటక ఆకాడమి చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ



**గుడివాడ,జూన్ 23 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా పమిడిముక్కల మం॥ మేడూరు గ్రామంలో అంకమ్మ తల్లి జాతర సందర్భంగా ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ వారి సౌజన్యముతో ప్రదర్శించిన జై శ్రీ నాట్యమండలి గుడివాడ వారి సత్యహరిశ్చంద్ర నాటకము ప్రేక్షకులను అకట్టుకుంది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏ.పి. నాటక ఆకాడమి చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కళాకారులకు ఎన్నో అవకాశాలు కల్పిస్తున్నారనీ, రాబోయే రోజుల్లో ప్రతి పేద కళాకారుడికి సొంత గృహము, మరో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు, రాయితీలు కల్పించనున్నారనీ, అలాగే నాటక అకాడమి ద్వారా కళాకారులకు నాటకాలు కల్పిస్తామని అలాగే ప్రతి శనివారం చంద్రన్న నాటక దినోత్సవముగా ఊరూర నాటక ప్రదర్శనలు కల్పిస్తామనీ తెలియజేసారు. తదనంతరం సత్యహరిశ్చంద్ర నాటకములో పాల్గొన్న కళాకారులందరిని సత్కరించారు. కళాకారులు అందరూ కలసి కళారత్న గుమ్మడి గోపాలకృష్ణ గారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు బ్రహ్మరెడ్డి, శివారెడ్డి మల్లిఖార్జునరావు నాయుడు లక్ష్మి శ్రీ సాయి, కొడాలి రాజా తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం మారినంత మాత్రాన ప్రజా ప్రతినిధులకు విలువ ఇవ్వరా : జెడ్ పి టి సి గంగా భవానీ



**హనుమాన్ జంక్షన్,జూన్ 23 (వార్తాప్రభ) :** గత మూడు సంవత్సరాలుగా తమకు ప్రభుత్వం నుండి రావలసిన గౌరవ వేతనం అందటం లేదని పలువురు మండల పరిషత్ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం బాపులపాడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎం పి పి యరగొర్ల నగేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పలువురు సభ్యులు మాట్లాడుతూ గత 30 నెలలుగా రావలసిన 90 వేల రూపాయలు వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని కోరారు. మండల పరిషత్ సభ్యులకే కాకుండా జిల్లా పరిషత్ సభ్యులకు ఒక్కొక్కరికి లక్షా ఎనభై వేల రూపాయలు బకాయి ఇవ్వాలని అన్నారు. గ్రామాల్లో ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమాల్లో తమకు కనీసం ఆహ్వానం ఇవ్వటం లేదని ప్రభుత్వం మారినంత మాత్రాన ప్రజా ప్రతినిధులకు విలువ ఇవ్వరా అని అధికారులను ప్రశ్నించారు. గ్రామాల్లో మట్టి అక్రమంగా తరలిస్తున్నా అధికారులుగా మీకు సంబంధం లేదా అని ప్రశ్నించారు. మాకు విలువ లేనప్పుడు ఈ సమావేశాలు ఎందుకని ప్రశ్నించారు. ఈ సమావేశంలో ఇంకా బాపులపాడు ఎం ఆర్ ఓ బండ్రెడ్డి మురళీ కృష్ణ, ఇంఛార్జి ఎం డి ఓ త్రినాథరావు, జెడ్ పి టి సి సభ్యులు కొమరవల్లి గంగా భవానీ, వైస్ ఎం పి పి చందు రమాదేవి, ఇతర అధికారులు, గ్రామ పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

# రేపు సామాజిక తనిఖీ ప్రజా వేదిక

**జి.కొండూరు,జూన్ 23 (వార్తాప్రభ) :** ఈ నెల 25 వ తేదీ బుధవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో బి.వి.రామకృష్ణ నాయక్ సోమవారం ప్రకటనలో తెలిపారు. జి.కొండూరు మండలంలోని 22 గ్రామ పంచాయతీల పరిధిలో జరిగిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై ది. 07-06-2025 నుంచి 22-06-2024 వరకు ఆడిట్ బృందాలు గ్రామాల వారీగా సామాజిక తనిఖీ చేపట్టి ఆయా గ్రామ పంచాయితీ కార్యాలయాలలో గ్రామ సభలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ నెల అనగా జూన్ 25 వ తేదీ 10 గంటలకు జరిగే సామాజిక తనిఖీ ప్రజావేదిక లో జిల్లా ఉన్నతాధికారుల సమక్షంలో పూర్తి నివేదికను సిద్ధం తనిఖీ బృందాలు ప్రవేశ పెట్టడం జరుగుతుందని తెలియజేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, హౌసింగ్, వెటర్నరీ, పంచాయితీ రాజ్ వంటి పథకాల కింద జరిగిన అభివృద్ధి పనులకు సంబంధించి సామాజిక తనిఖీ ప్రజావేదిక ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు మరియు సంబంధిత అధికారులు హాజరు కావలసినదిగా ఎంపీడీవో కోరారు.

# గెస్ట్ లెక్చరర్ పోస్ట్ కు దరఖాస్తులు స్వీకరణ

**మైలవరం,జూన్ 23 (వార్తాప్రభ) :** స్థానిక డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ మరియు స్టాటిస్టిక్స్ విభాగాలలో పనిచేయుటకు ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇళ్ళ రవి సోమవారం ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులలో కనీసం 55 శాతం మార్కు లతో పీజీ పాస్ అయి ఉండాలని, ఏపీ సెట్, యుజిసి సెట్ మరియు పీహెచ్డీ అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలియజేశారు. ఆసక్తిగల అభ్యర్థులు రెస్యూమ్ తో పాటు విద్యార్హత ధ్రువీకరణ పత్రాల నకలు కాపీలను జత చేసి ఈ నెల 28 వ తేదీ లోగ కార్యాలయ పని వేళల్లో అందజేయాలన్నారు. మరిన్ని వివరాల కోసం ఫోన్ నెంబర్ 9959108829 ను సంప్రదించాలని కోరారు.

# అభివృద్ధి పథంలో మునగచర్ల గ్రామపంచాయతీ

- తెదేపా మండల పార్టీ అధ్యక్షులు వీరంకి వీరస్వామిన్



**నందిగామ,జూన్ 23 (వార్తాప్రభ) :** మండల పరిధిలోని మునగచెర్ల గ్రామంలో ప్రజలకు సౌకర్యార్థం పంచాయతీ నిధులతో 50 వేల రూపాయల విలువగల కంప్యూటర్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు వీరంకి వీరస్వామిన్ తెలిపారు. సోమవారం మునగచెర్ల గ్రామ ప్రజలు ఇబ్బందులు గుర్తించిన ప్రభుత్వ విప్,శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదేశాలు మేరకు సచివాలయ ఉద్యోగస్తులకు అవసరమైన కంప్యూటర్లు, ప్రింటర్.సిపియు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పంగులూరి నరసింహయ్య, సీనియర్ నాయకుడు గ్రామ పార్టీ అధ్యక్షుడు కొల్లూరి నాగేశ్వరరావు, పంగూలూరి వెంకట్రావు, సంద్ర ప్రసాదు, నలజాల నాగేశ్వరరావు, దిగుమతి చిట్టెమ్మ సచివాలయ సిబ్బంది గ్రామ.నాయకులు ప్రజలు తదితరులతో కలిసి వీరస్వామిన్ కంప్యూటర్లను ప్రారంభించారు.

